SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

అందరు కోరుకొనునది
అశోకా
సుగంధ వక్కపొడి

ఆంధ్రపత్రిక

Regd. No. H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53. సంచిక 43

కె. వీరాస్వామి గారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

విజయవాడ, శుక్రవారం 13-5-1966 THE ANDHRA PATRIKA MORNING *** 6 పుటలు : 10 పైసలు

విజయవాడ అగ్నిప్రమాదాలదర్యాప్తుకు రెవెన్యూమంత్రి, ఐ.జి.లతో కలెక్టర్, జిల్లాపోలీస్‌సూపరింటెండెంట్‌లతో విడివిడిగా చర్చలు

పరశురామప్రీతి అయిన ప్రాంతాలలో మంత్రి పర్యటన: సహాయానికి ఏర్పాట్లు

విజయవాడ, మే 12:

విజయవాడ పట్టణం, పరిసర ప్రాంతాలలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదాలను గురించి దర్యాప్తు చేయటానికి యీ ఉదయం హైదరాబాదునుండి కారులో బయలుదేరి రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి. పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ ఎ కె కె నంబియార్ యిక్కడికి మధ్యాహ్నం 1 45 గంటలకు చేరారు

వెంటనే శ్రీ రామచంద్రారెడ్డి జిల్లా కలెక్టరు శ్రీ జయకర్ పి. జాన్సన్‌తోనూ, శ్రీ నంబియార్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ టి.పన్నయ్యతోను విడివిడిగా సంప్రదింపులు జరిపారు.

ప్రమాదంలో కాలిపోయిన యిండ్లు, ప్రమాదానికి గురిఅయిన కుటుంబాలు, నిరాశ్రయులైన ప్రజలు, నష్టమైన ఆస్తి మిగిలాలను గురించి తెలుసుకునేందుకు అవసరమగు ఆర్థిక వివాన సహాయ సౌకర్యం కలుగజేసేందుకు శ్రీ రామచంద్రారెడ్డి విచారణ జరిపారు.

అంతకు పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ నంబియార్ రాకకు ప్రత్యేక ప్రాముఖ్యం ఏర్పడుతుంది. జరిగిన ప్రమాదాలు కేవలం ప్రమాదాలేనా, లేక ఇవి కావాలని పథకం ప్రకారం ఒకేదానివెనక ప్రజలు పుట్టించగా జరిగిందా అని ప్రజలలో అనేక అనుమానాలు వ్యాపించాయి. కేవలం ప్రమాదాలే అయితే అయివూ వున్నారు. ఈ విషయం దర్యాప్తులో ఏది సత్యం ఏది అసత్యం అని తెలుసుకోటానికి శ్రీ నంబియార్ ప్రత్యేకంగా వచ్చినట్లు భావించబడుతోంది.

నిన్నరాత్రినుండి ఎక్కడా చెప్పుకోతగ్గట్టుగా ప్రమాదంలేదు. అయితే అగ్నిదేవుని యీ తిరోగమనం తాత్కాలికమే అని ప్రజలలో ఆందోళన మాత్రం పోలేదు.

విద్రోహ చర్య కాదు

రామచంద్రారెడ్డి ప్రకటన

విజయవాడ, మే 12 :

ఈరోజు సాయంత్రం, అతిథి గృహంలో ప్రభుత్వ రెవెన్యూశాఖామంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి పత్రికాప్రతినిధులతో ప్రసంగిస్తూ, ఇక్కడి జరిగిన ఘోర అగ్ని ప్రమాదం కేవలం ప్రమాద వశాత్తు జరిగిందని, ఇది విద్రోహ చర్య కాదని, దీనికి రాజకీయ సంబంధం ఏదీ లేదని ప్రకటించారు

ప్రజానీతో షిరోడ్కర్ చర్చలు

న్యూఢిల్లీ, మే 12 : గోవా శాసన సభాపతి శ్రీ షిరోడ్కర్ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నప్పుడు గోవా భవిష్యత్తుపై చర్చించినట్లు తెలుస్తున్నది.

మారుతీ నగర్‌లో అగ్నిప్రమాదం

8 ఇండ్లు దగ్ధం

విజయవాడ, మే 12 : మూడు రోజులుగా అగ్నిప్రమాదాల గుప్పిటలోనున్న నగరంలో నేటి మధ్యాహ్నం మూడున్నర గంటల ప్రాంతంలో మారుతీనగరంలో అగ్ని ప్రమాదం జరిగింది. మూడువారాలుగా ఎవ్వరూ లేరని చెప్పబడుతున్న యింటిలో నుంచి వెలువడిన మంటలకారణంగా, సమీపంలోని 8 యిళ్లు దగ్ధమైనాయి. అగ్నిమాపక దళాలవి మంటలు నదుపు చేసి ఆర్పేశారు.

కొండమీద ఉన్న ఈ ఇళ్లలో నివసిస్తున్న వారందరూ దాదాపు కొండరాళ్లు కొట్టుకొని జీవిస్తున్నవారే. మంటలు మొదలైన ఇంటిలో మొదట చిన్నమోత విని వచ్చినదని ఆ తర్వాత గమనించిన మంట వెలిగినదని చుట్టుప్రక్కల ఉన్నవారు అనుకొంటున్నారు. మూడు వారాలుగా ఎవ్వరూ లేని ఇంటిలోకి నిప్పు ఎలా వచ్చింది అని అందరూ ఆశ్చర్య పడుతున్నారు.

ఆ ప్రాంతంలోని వారందరూ తమతమ సామానులను ముందుగానే బయటకు చేర చేసుకొన్నారు.

నగరంలో నిన్న జరిగిన ప్రమాదాలలో భయపడిన వారు అరబరుటు చిన్నచిన్న గుడారాలు వేసుకొని, సామానులు వాటిలో పెట్టుకొని జీవిస్తున్నారు.

వృద్ధురాలి సజీవదహనం

హైదరాబాదు, మే 12 : చిత్తూరు జిల్లాకు చెందిన చెన్నాపురగుడి గ్రామంలో మే నెల 10వ తేదీన సంభవించిన అగ్ని ప్రమాదంలో 75 సంవత్సరాల వృద్ధురాలు సజీవంగా దహనమైపోయింది. మూడు లక్షల రూపాయిల విలువైన ఆస్తికి నష్టం సంభవించిందని యిక్కడకు అందిన అధికార వార్తలు తెలుపుతున్నాయి.



అశోక్ మెహతాపై పరాక్కుల తీర్మానం

త్రోసివేత

లోక సభలో సభాపతి హుకుంసింగ్ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 12: నేడు లోక్‌సభలో 20 నిముషాలసేపు గందరగోళంమధ్య తీవ్రవర్చ జరిగిన అనంతరం, ప్రణాళికా మంత్రి శ్రీ అశోక్ మెహతాపై కొందరు ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన సభా హక్కుల తీర్మానానికి అనుమతి ఇవ్వడానికి సభాపతి హుకుంసింగ్ నిరాకరించారు.

ఈ సభా హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీమతి రేణుచక్రవర్తి (కమ్యూనిస్టు) తదితరులు మాట్లాడుతూ ప్రణాళిక మంత్రి తాను లోక్‌సభలో చేయనున్న ప్రకటనకు ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు, అమెరికా అధికారుల ఆమోదం పొందడం సభా హక్కుల ఉల్లంఘన అని పేర్కొన్నారు.

మంత్రి తాను పార్లమెంటులో చేయనున్న ప్రకటనను విదేశీయుల ఆమోదం పొందడం లోక్‌సభకు, మంత్రికి కూడా అవమానకరమైన విషయమని వారన్నారు.

సభికుల అభిప్రాయాలను సభాపతి త్రోసి పుచ్చారు.

సభాపతి మాట్లాడుతూ, ఇద్దరు రాజకీయ నేతలు సంభాషణలు జరిపినపుడు ఈ చర్చల సారాంశాన్ని ప్రకటనకు తెలియజేయడానికి వుండు అవతలి వ్యక్తి అభిప్రాయం తెలుసుకోవడం సంప్రదాయమని అన్నారు.

ప్రణాళిక మంత్రి తాను ప్రపంచ బ్యాంకు అధ్యక్షునితోను, అమెరికన్ అధికారులతోను జరిపిన చర్చలను గురించి ప్రజలకు తెలియచేసేముందు, ఇనకు కలిగిన అభిప్రాయాలు పరి అయినవో, కావో రూఢిగా తెలుసుకోవాలనుకున్నారని, ఇందులో హక్కుల ఉల్లంఘన ఏదీ లేదని ఆయన చెప్పారు.

అంతకుముందు శ్రీ మెహతా మాట్లాడుతూ కొందరు ప్రతిపక్ష సభ్యులు చేసిన ఆరోపణలను ఖండించారు. తనపై వచ్చిన ఆరోపణలు నిరాధారమని ఆయన అన్నారు.

"ప్రధాని విశ్వాసాన్ని, అధికార పక్షంలోని నా సహచరుల విశ్వాసాన్ని చూరగొన్నారు. నా నాయకుని విశ్వాసాన్ని కాంగ్రెస్ పార్టీలోని నా సహచరుల విశ్వాసాన్ని నేను చూరగొనేంత వరకు....)అ తర్వాత గోలలో (శ్రీ మెహతా ఏమి చెప్పినదీ వినిపించలేదు.)

అభిప్రాయ భేదాలు రాష్ట్ర శ్రేయస్సుకు భంగం కారాదు

సంజీవరెడ్డి హితవు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 12 : "ప్రజాస్వామ్య వ్యవస్థలో బేదాభిప్రాయాలు ఉండటం సహజం. రాష్ట్రశ్రేయస్సుకు అడ్డురానంత వరకు వాటివల్ల ఎట్టి ఇబ్బందిలేదు" అని కేంద్రమంత్రి డాక్టర్ నీలం సంజీవరెడ్డి ఇవాళ మధ్యాహ్నం లేక్‌వ్యూ ప్రభుత్వ అతిథి గృహంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వపక్ష వర్గాలలో వున్న అభిప్రాయభేదాలనుగూర్చి అడుగగా చెప్పారు.

తాను 14,15 తేదీలలో వెళ్లి తిరుపతి వెడతానని, 20 వ తేదీనుండి అఖిల భారత కాంగ్రెస్‌సంఘసమితులకు బొంబాయి వెడతానన్నారు. 21,22 కాంగ్రెస్ కార్యసంఘం, అఖిల భారత కాంగ్రెస్ సమావేశాలు, 23 ఎన్నికల సంఘం ఎన్నికలు జరుగుతాయనీ, తాము ఎన్నికల్లో పోటీచేసే విషయమై ఇవాళ పత్రికల్లో కొన్ని వార్తలు చూశామనీ, తమపేరు ప్రతిపాదించబడితమను సభ్యులు ఎన్నుకుంటే తాము కాదని అనము అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి ఇవాళ ఉదయం కాజీపేట నుంచి కారులో 8—30 గంటలకు హైదరాబాద్ వచ్చారు. ఢిల్లీనుంచి వచ్చిన గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ 10 గంటలు ఆలస్యంగా వచ్చింది. శ్రీ సంజీవరెడ్డి కరీంనగర్ వెడతారు.

—o:o—

నగరంలో మరి 2 చోట్ల అగ్ని ప్రమాదాలు

విజయవాడ, మే 12 : నేటి సాయంకాలం 6 గంటల తర్వాత ఏలూరురోడ్డు దరిని సూర్యారావుపేట ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగిందని ఒక యిల్లు దగ్ధమైనదని తెలుస్తోంది. తిరిగి ఏడు గంటల ప్రాంతంలో భాస్కరరావుపేటలో అగ్ని ప్రమాదం సంభవించిందని కూడా తెలుస్తోంది. ప్రమాద స్థలాలకు అగ్నిమాపక దళాలు వెళ్లాయని తెలుస్తోంది. వివరాలందలేదు.

అగ్ని బాధితులకు ప్రభుత్వ సహాయం

ముఖ్యమంత్రి హామీ :

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 12 : విజయవాడలోని అగ్నిప్రమాదాలకు కారణాలను విచారించి ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించడానికి, అగ్నిబాధితులకు వెంటనే తగినన్ని సహాయ చర్యలు చేయడానికి రెవెన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిని, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు శ్రీ ఎ. కె. కె. నంబియార్‌ను ఈవేళ ఉదయం విజయవాడ పంపించామని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవ్వాళ ఉదయం ఆనందనిలయంలో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి యిలా అన్నారు : "వారిద్దరూ రేపు తిరిగివచ్చి నాకు నివేదికను సమర్పిస్తారు. విజయవాడపట్నం మూడేళ్లలో రెండుసార్లు ఇట్టి పెద్ద అగ్నిప్రమాదాలకు గురికావడం విచారకరం. అగ్నిప్రమాదంలో మృత్యువువాతపడినవారి విషయంలో నా సంతాపాన్ని వెల్లడిస్తూ, వారి కుటుంబాలకు నా సానుభూతిని వెల్లడిస్తున్నాను. అగ్నిప్రమాదాల కారణాలను ప్రభుత్వం సాకల్యంగా విచారించి బాధితులకు కొంత సహాయం కూడా చేయగలదు."

ఒళ్లు కాలిన ఎంతో స్త్రీ మృతి

విజయవాడ, మే 12 : సూర్యారావుపేటలో జరిగిన అగ్నిప్రమాదంలో తీరని కాలిపోయిన 18 సంవత్సరాల స్త్రీ యీవాళ ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించింది. ఆ స్త్రీ పేరు శ్రీమతి కోట్ల భాగ్యమ్మ. రెండురోజుల అగ్నిప్రమాదాలలో మృతుల సంఖ్య ఇప్పుడు 15 అయింది.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 12 విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 113 డిగ్రీల ఫారన్‌హైట్ డిగ్రీలు వున్నది.

విజయవాడలో

సర్వస్వం కోల్పోయిన 30,000 అగ్ని బాధితుల దైన్యస్థితి

విజయవాడ. మే 12:

విజయవాడలో మొన్న నిన్న సంభవించిన అగ్ని ప్రమాదాల్లో మొత్తం 15 మంది దుర్మరణం పాలయ్యారు. రెండురోజులలోను 3200 ఇండ్లు దగ్ధమై, దాదాపు 30 వేల మంది నిరాశ్రయులయ్యారు. అగ్ని ప్రమాదానికి హేతువు (రాష్ట్రంలో మిగతాచోట్ల వలె) ఇక్కడ అంతంపట్టకపోవడం యావన్మందినీ విస్మయం చకితులను చేస్తున్నది.

పలానా ఇంటిలో మొదట నిప్పు అంటుకొన్నది అని చెప్పడానికంటే, ఎలా అంటుకున్నదనే విషయం ఎవరూ చెప్పలేక పోతున్నారు. భాస్వరం ఉపయోగించబడుతున్నదనే సందేహం మొత్తంమీద వ్యక్తమవుతున్నది. ఇది విద్రోహుల పథకమే అయితే వారు సాధించే దేమిటని, సర్వస్వం కోల్పోయిన అగ్ని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

ఆనాటి అత్యధికోష్ణతతో బాధపడుతున్న పౌరులు, ముఖ్యంగా అగ్ని బాధితులు, ఇప్పుడు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

నివాస లేక, సామాగ్రి లేక, చివరకు కట్టుకోడానికి వస్త్రాలు లేక, అగ్ని బాధితులు నానా ఇడుములు పడుతున్నారు. ప్రభుత్వం ఎంత సహాయం చేసినా అది అల్పమే కాగలదని భావిస్తున్నారు. తిండిలేక, నిలువ నీడలేకుండాను కృష్ణా లంక ప్రాంతంలో అగ్నిబాధితులు పడుతున్న యాతనలు వర్ణనాతీతం.

కృష్ణాలంకలోని భ్రమరాంబాపురం, భవానీపురం, భాస్కరరావుపేట, డ్రైవర్‌పేట, మొదలైన ప్రాంతాలు, విజయా టాకీస్ వెనుక కార్మికపురం,అరండల్ పేట, సూర్యారావుపేటలు, బాట్టిస్ట్‌పాలెంలో ఈ అగ్ని ప్రమాదాల్లో దగ్ధమైన వాటిలో దాదాపు 90 శాతం పూరిండ్లు. వీరు ఇప్పుడు గృహ నిర్మాణ కార్యక్రమాలు తిరిగి చేపట్టడం ఎలాగా అని సతమతమవుతున్నారు. తాటాకు, వెదురు ధరలు విపరీతంగా వున్నందువ ప్రభుత్వం ఇచ్చే సహాయం తమ పూర్తి అవసరాన్ని తీర్చదని భావిస్తున్నారు. అంతేగాక నిన్ననే కృత్రిక కార్తె ప్రారంభమయింది. రోళ్లు బద్దలు అవుతాయనే "రోహిణి" కార్తె ముందున్నదని, ఇప్పుడు తిరిగి కట్టుకున్న ఇళ్లు, ఇంకా నెలరోజులు డే తీవ్రఎండలవల్ల,మరల అగ్నిప్రమాదానికి గురికావనే భాపీ ఎక్కడ వుందని సందేహాలు వ్యక్తపరుస్తున్నారు. ఇదివరలో అగ్ని ప్రమాదానికి గురియైన ఇళ్లవారు వెంటనే పునర్నిర్మాణ ప్రయత్నాలు చేసుకునేవారు. నిన్న, మొన్న పట్టణంలో జరిగిన ప్రమాదాల అనంతరం గృహ నిర్మాణానికి ఉపక్రమించిన వారు ఎవరూ కన్పించడంలేదు.

మండు టెండలో బందరు కాల్వ, ఏలూరు కాల్వ, కృష్ణ ఒడ్డున తాత్కాలిక నివాసాలు ఏర్పరచుకొన్న వేలాది కుటుంబాలవారు; మంచాలు, చిన్న తడికెలు అడ్డుపెట్టుకొని, వంటలు చేసుకొంటున్న దృశ్యాలు ప్రతి ఒక్కరి హృదయాన్ని కలచివేస్తున్నాయి.

నిన్న ప్రళయాగ్ని తాండవించిన కృష్ణా లంక ప్రాంతాన్ని శోకాగ్ని ఆవరించింది. ఎవరి ముఖాలలోను కళాకాంతులు లేవు. తమ బంధువులు, సోదరులు, చెల్లెండ్రు, తల్లి దండ్రులు ఏమయ్యారోనని రోదిస్తే, గ్రామా తరగుమంచి వచ్చినవారి శోకాలతో ప్రాంతమంతా కడుదైన్యంగా వుంది. మునిసిపల్ స్కూళ్లలో వుండవలసిందిగా అధికారులు చాటింపు వేయించినా, సర్వస్వాన్ని కోల్పోయిన దుఃఖంతో అధికసంఖ్యాకులు కాల్వగట్లపైన, ఎండగట్టివేసిన బందరు కాల్వలోను తాత్కాలిక నివాసం ఏర్పరచుకొన్నారు. కొంతమంది అగ్నికి ఆహుతి అయిన ఇండ్లలోనే గోడలపై తడికలు, బరకాలు వేసుకొని చంటిపిల్లలతో క్రింద కాలక్షేపం చేస్తున్నారు. "మునిసిపాలిటీవారు నివాసం ఏర్పాట్లు చేశారు. అక్కడకు వెళ్లరాదా ?" అని ఆంధ్రపత్రిక ప్రతినిధి వారిని ప్రశ్నించగా, అక్కడకు వెళ్లి యాతన పడడంకంటే తమస్థలంలో వుండడమే తమకు ఇష్టంగా వుం"దన్నారు.

కృష్ణాలంకలో ఇళ్లుగల రిక్షాడ్రైవర్లు వందమందికిపైగా వచ్చారు. ఒక డ్రైవర్‌ను పరిస్థితి ఎలాగుందని అడుగగా "పిట్టకోసం మండు టెండలో కిరాయికి పోయాము. ఆకాశాన్ని అంటిన మంటలు చూసి ఇక్కడికి వచ్చే సరికి ఏమీ మిగలలేదు" అన్నాడు.

చిన్న చిన్న దుకాణాలవారు సరుకులు అగ్నిహోత్రునికి అర్పణంకాగా, ఏమీ చేయలేక, దిక్కుతోచక విలపిస్తున్నారు. నిన్న రాత్రి భోజన సదుపాయాలు అరిగాయి.

యీవాళ మనిషికి ప్రభుత్వం ఆధ్యర్యాన శీరు వంతున బియ్యం పంపిణీ చేస్తున్నారు. జనం బారులుతీరి బియ్యం తీసుకొంటున్నారు. 'అర్థిక సహాయం ఏమైనా అందిందా ?' అని పెక్కుమందిని అడుగగా ఇలా అన్నారు: "అంతత్వరగా ఎక్కడ అందుతుంది బాబూ ? కరణము, మున్సబు గారలు లెక్కలు తీసు

(మిగతా 8 వ కాలంలో)

ఆంధ్రలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం ఆవశ్యకత

కేంద్రం గుర్తించిందని ప్రధాని ఇందిర ప్రకటన

న్యూఢిల్లీ, మే 12 :

ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పటంలో గల ప్రాముఖ్యాన్ని కేంద్రం గుర్తించిందని, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, తమను నేడు కలుసుకొన్న 17 మంది కాంగ్రెస్ పార్లమెంటు ప్రతినిధులతో చెప్పినట్లు తెలుస్తున్నది.

అయిదవ ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పే స్థలంపై తుది నిర్ణయం చేసేటప్పుడు, సభ్యులు ప్రకటించిన వివిధభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని గలమని ఆమె చెప్పారు.

అయిదవ ఉక్కు ఫ్యాక్టరీని విశాఖపట్నంలో నెలకొల్పాలని కోరుతూ, సభ్యులు ప్రధాని కొక వినతిపత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన రాష్ట్రాలలో ఒకటనీ, కేంద్రం ఒక్క పెద్ద పరిశ్రమను కూడా అక్కడ నెలకొల్పలేదని, విశాఖపట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పటం వల్ల, రాష్ట్రం పారిశ్రామికంగా వెనుకబడిన తనంనుంచి ఉద్ధరింపబడుతుందనీ వారు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.

—o:o—

ఫకరుద్దీన్ అహమ్మద్ ఆంధ్ర పర్యటనలో ఒకరోజు తగ్గింపు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 12 : భారతప్రభుత్వ నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖామంత్రి శ్రీ ఫకరుద్దీన్ ఆలీ అహమద్ రాష్ట్రంలో ఒక రోజు పర్యటన తగ్గించుకొన్నారని, 14 వ ఆయన ఇక్కడకువచ్చి 15 వ ఇక్కడ ప్రభుత్వ ప్రతినిధులతో సమాలోచనలు జరుపుతారనీ, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈవేళ పత్రికా విలేకరులకు చెప్పారు.

శ్రీ ఫకరుద్దీన్ 14 రాత్రికి నాగార్జున సాగర్ వెళ్లి, 15 ఉదయం తిరిగివస్తారు. మళ్లీ 15 రాత్రి పోచంపాడువెళ్లి 16 ఉదయం హైదరాబాద్‌వచ్చి, మధ్యాహ్నం ఢిల్లీవెళతారు. వారు ఇక్కడవున్న సమయంలో తెలంగాణా ప్రాంతీయసంఘ ప్రతినిధులు పోచంపాడు ప్రాజెక్టుకు అదనంగా సహాయం చేసేవిషయమై ఒక విజ్ఞప్తిని సమర్పిస్తారు.

—o:o—

అగ్నికి మూగ బాలిక ఆహుతి

142 గృహాలు దగ్ధం : జగ్గంపేటలో దుస్సంఘటన

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 12 : పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన జగ్గంపేట గ్రామంలో ఈ నెల 12వ తేదీన సంభవించిన అగ్ని ప్రమాదంలో 16 సంవత్సరాల వయస్సుగల మతిస్థిమితంలేని, మూగపిల్ల సజీవదహనమై పోయింది.

142 గృహాలు బుగ్గిపాలైనాయి. 50 మంది నిరాశ్రయులైనారు.

కాశ్మీర్ సరిహద్దులో పాక్ దళాలసంచలనం

చాలాకాలంగా గోచరిస్తున్నదని. ప్రభుత్వం అప్రమత్తంగా ఉన్నదని చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 11 :

జిమ్మూ, కాశ్మీర్‌లలో పోరు విరమణ రేఖకు అవల 'చాలా కాలంగా' సైనిక దళాల సంచలనం కానవస్తున్నదనీ, ప్రభుత్వం వాటిని "జాగ్రత్తగా గమనిస్తున్నదనీ", రక్షణ మంత్రి శ్రీ చవాన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

తాష్కెంట్ ఒప్పందం దరిమిలా కాశ్మీర్ పద్ద భారత్, పాక్ సాయుధ దళాల తగ్గింపుపై అరగంట సేపు జరిపిన చర్చను ముగిస్తూ, అప్పుడప్పుడు పరిస్థితిని ఉన్నత స్థాయిలో సమీక్షించటం జరుగుతున్నదని ఆయన అన్నారు.

ఇంకా వివరాలు తెలియజేయ జాలమని ఆయన చెప్పారు.

చర్చను ప్రారంభించిన శ్రీ మధులిమాయే (ఎస్. ఎస్. పి), పాకిస్తాన్ దళాల సంచలనంపై పత్రికలలో వచ్చిన వార్తలను ప్రస్తావించారు.

పోరు విరమణ ఒప్పందం క్రింద నెలకొన్న ప్రాంతంలో, పాకిస్తాన్ జరిపిన స్వల్ప ఉల్లంఘనలపై తాము కొంత కాలం క్రిందట సభలో చెప్పిన విషయాన్ని శ్రీ చవాన్ గుర్తుచేశారు.

పోజీపీర్ ప్రాంతం గురించి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, ఈ ప్రాంతంలో రోడ్డు అభివృద్ధి విషయమై భారత్‌కు సమాచారం అందినదని శ్రీ చవాన్ అన్నారు. ఏమైనప్పటికీ అక్కడ దుర్రాక్రమణ తత్వం గల రక్షణ ఏర్పాట్లు లేదని ఆయన చెప్పారు.

—o:o—

కలకత్తా, మే 12 : కలకత్తా విశ్వవిద్యాలయంలో ప్రాచీన భారత చరిత్ర సంస్కృతి ప్రొఫెసర్‌గా పనిచేసే [illegible] డాక్టర్ [illegible] శనర్జి నేడిక్కడి ఆసుపత్రిలో మరణించారు.

ముఖ్యమంత్రికి రాజధానిలో సన్మానం

50 సంస్థలచే సంయుక్తంగా నిర్వహణ

హైదరాబాదు, మే 12 : రాజధాని నగరంలోని ప్రముఖ సాహిత్య, సాంఘిక, సాంస్కృతిక, మత విషయికమైన 50 సంస్థల సంయుక్త ఆధ్వర్యాన ఈ నెల 14వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డికి సన్మానం జరుగనున్నది.

ఇటీవల ఆమోదింపబడిన అధికార భాషా చట్టంలో ఉర్దూకు చట్టబద్ధమైన హోదాలు యివ్వటంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి గైకొన్న చొరవపట్ల కృతజ్ఞత సూచకంగా ఈ సన్మానం జరుగుతున్నది. సన్మాన సభకు కేంద్ర నీటిపారుదల శాఖామంత్రి శ్రీ ఫకరుద్దీన్ అహమ్మద్ అధ్యక్షత వహిస్తారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం మంచి ఎం. ఏ. (ఉర్దూ) పరీక్షలో ప్రథమంగా ఉత్తీర్ణత పొందిన విద్యార్థిని శ్రీ బ్రహ్మానంద [illegible] పేరుమీద బంగారపు పతకం [illegible] సన్మాన సమయం విశ్వవిద్యాలయంలో అధ్యక్షులు లంచ్ వెల్లడించారు.

(4 వ కాలం తరువాయి)

కొంచెంగాని ఏమీ అందదు. 1964 లో రూ. 50 నుంచి ఎంత రూపాయలు ఇచ్చారు. ఇప్పుడు ఏమిస్తారో తెలియదు. ఆకాశాన్ని అంటిన ధరలతో ఏ మొస్తుంది బాబూ అన్నారు.

అగ్నిప్రమాదం వాటిల్లిన ప్రాంతాలలోనే గాక, నగరంలో నలుగురు చేరిన ప్రతిచోటా ఈ ప్రమాదాలను గురించి మాట్లాడుకొంటున్నారు. ప్రమాదాల వెనుక పథకాల పన్నాగం వుందని పౌరులు భావిస్తున్నారు. అయితే ఎవరినైనా మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నిస్తే, అచ్చిత్తంగా సమాధానం ఇవ్వడానికి భయపడుతున్నారు. ఏ వ్యక్తీ అంటానా, తనకు తోచిన సమాధానం చెప్పేముందు, ప్రక్కన ఎవరున్నారో అని నాలుగు దిక్కులా కలయచూస్తున్నాడు.

చిన్న చిన్న పందిరిలు, వాటికి గోడలుగా అమర్చుకున్న దుప్పట్లు, [illegible] మధ్య దీనంగా మూస్తున్న ఏసిపాలలు, బాలలు ఎండకు తట్టుకోలేక గజగజలాడుతున్నారు. "విధి వైచిత్యం. ఎవరు ఏమిచేయగలరు" అని గుండె రాయి చేసుకొన్న తల్లిదండ్రులు వైపు ఏసిపాలలు దీనంగా చూస్తున్నారు. పూరిళ్లు వున్నంతకాలం తమ ఆస్తి, ప్రాణాలకు హామీలేదని వాపోతున్నారు.

కార్మికులకు, స్వల్పాదాయవర్గ గృహ నిర్మాణ పథకాలు కింద, పనితీ కలుగజేస్తే వేరికి [illegible] పనిముక్తి లభిస్తుందని కొందరు అంటున్నారు

హిందూస్థాన్ మెషీన్ టూల్స్ లిమిటెడ్
హైదరాబాద్

Advertisement No. HMT V/AD/Hyd. R/020

దరఖాస్తులు కావలెను

1. ఉద్యోగము : ఫర్నేస్ వెల్డర్ :
జీతము స్కేలు : 1. రు. 145—9—235—10—255
2. రు. 160—12—280—15—310.
వయస్సు : 35 ఏండ్లకు లోపు
అర్హతలు మరియు అనుభవము : ఎస్.ఎస్.ఎల్.సి. లేక దానికి సమానమైన పరీక్ష పాసై ఉండవలెను. ఎలెక్ట్రిక్ ఫర్నేస్ పనిచేయు విధానము తెలిసి ఉండవలెను. గ్రేలు, రస్ మరియు ఉక్కు కరగించుట మరియు మిశ్రమము చేయుటకును, బూనెతోను, బొగ్గుతో మెల్టింగ్ ఫర్నేసులను వెలిగించి పనిచేయుటకును నేర్చి ఉండవలెను. పేరుగల పౌండరీలో ఎలెక్ట్రిక్ ఫర్నేస్ మెల్టింగు విధానమందు 3 ఏండ్ల అనుభవము పొంది యుండవలెను.

2. ఉద్యోగము : డ్రాట్స్‌మన్ 'ఎ' మరియు 'బ'.
జీతము స్కేలు : 1. రు 160—12—280—15—310.
'ఎ' తరగతి డ్రాట్స్‌మన్‌కు
2. రు. 130—8—210.
'బ' తరగతి డ్రాట్స్‌మన్‌కు
వయస్సు : 30 ఏండ్ల లోపు.
అర్హతలు మరియు అనుభవము: గుర్తింపబడిన వృత్తి విద్యాసంస్థనుండి (డ్రాట్స్‌మెన్‌షిప్ (మెకానికల్) సర్టిఫికేటు పొందియుండవలెను. మరియు మెషీన్ టూల్సు యాపారేటింగుకై ప్రత్యేకముగా పనిచేయుచున్న అధునిక మెషీన్ టూల్ ఫ్యాక్టరీ లేక దానికి సమానమైన పరిశ్రమలోని డిజైన్ ఆఫీసునందు 'ఏ'క్లాస్ డ్రాట్స్‌మన్ అయినయెడల 3 నుండి 5 ఏండ్ల అనుభవమును: 'బ' క్లాస్ డ్రాట్స్‌మన్ అయిన ఎడల 2 ఏండ్ల అనుభవమును ఉండవలెను. రేషనల్ ప్రొడక్షన్‌కు కావలసిన ప్రిసిషన్ మెషీన్‌టూల్సుకు సంబంధించిన మెషీన్ టూల్సు, జిగ్స్, ఫిక్చర్స్, మరియు గేజుల డ్రాయింగ్ పనుల పూర్తిగా తెలిసియుండవలెను.

3. ఉద్యోగము : ఇన్‌స్పెక్టర్ 'సి' / ఫ్లేనర్ 'బ'
జీతము స్కేలు : రు. 130—8—210
వయసు : 30 ఏండ్ల లోపు.
అర్హతలు మరియు అనుభవము : మేథమేటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలలోగుర్తింపబడిన యూనివర్శిటీనుండి బి.ఎస్.సి. I క్లాస్‌లో పరీక్ష అయిన ఉండవలెను. అభ్యర్థికి ఒక ఏడాది పాటు ఇవ్వబడు 'ఉద్యోగ శిక్షణ'' కాలములో మొదటి ఆరునెలల కాలము నెలకు రు.100 మరియు డి.ఏ., తరువాత ఆరునెలలో నెలకు రు. 130 మరియు డి.ఏ. ఇవ్వబడును. పై ఏడాది శిక్షణ విజయవంతంగా పూర్తిచేసిన తరువాత పై స్కేళ్లలో శాశ్వతము చేయబడుదురు.

4. ఉద్యోగము : స్టెనోగ్రాఫర్ 'బ'
జీతము స్కేలు : రు. 130—8—210
వయసు : 30 ఏండ్లకు లోపు.
అర్హతలు మరియు అనుభవము : మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన అర్హతతో షార్ట్‌హాండ్ మరియు టైపింగ్ షార్ట్‌హాండునందు లోయర్ గ్రేడ్ డిప్లొమా పొంది రెండేండ్లపాటు పనిచేసిన అనుభవము కలిగియుండవలెను.

5. ఉద్యోగము : ఫుట్‌వేర్ మేకర్.
జీతము స్కేలు: 1. రు. 130—8—210.
2. రు. 115—7—185.
3. రు. 100—6—160.
4. రు. 85—5—135.
వయసు : 35 ఏండ్ల లోపు.
(అభ్యర్థి యొక్క అనుభవము మరియు అర్హతలమీద ఆధారపడి పై గ్రేడులలో నియమించు విషయం తీర్మానింపబడును.
అర్హతలు మరియు అనుభవము : ప్రాథమిక విద్య కనీసము ఎస్.ఎస్.ఎల్.సి. వరకు చదువుట. పాదరక్షల పరిశ్రమలో పనిచేయుచున్న అనుభవము 3 నుండి 7 ఏండ్ల సర్వీసు కలిగి డ్రాయింగులు చదువుట, వివిధ రకములైన ఇనుప కాస్టింగులకు తయారుచేయుచున్నట్లు మరియు మోల్డింగ్‌పండు ఉపయోగించు ఇసుక మిశ్రమాలు తెలిసి ఉండవలెను. పాదరక్షలకు మోల్డ్ కాస్టింగులు ముక్కులు, కోర్స్ తయారుచేసి కోల్‌లనుమలుచుట మరియు డ్రాయింగులు చదువుట తెలిసియుండవలెను. సోల్స్ మరియు డోర్‌బాక్సులు గుర్తించుటకు కైడర్సు, మోడళ్ళ స్థానములు గుర్తించుటకు తెలిసియుండవలెను. మవుల్డింగ్‌లో ఐ. టి. ఐ. పాసైనవారికి అనుభవముగలవారికి ప్రాధాన్యత చూపబడును.

6. ఉద్యోగము : ఎలక్ట్రీషియన్ (అర్మేచర్ వైండర్)
జీతము స్కేలు : రు. 115—7—185.
వయస్సు : 35 ఏండ్ల లోపు.
అర్హతలు మరియు అనుభవము: అభ్యర్థులు ఎస్.ఎస్.ఎల్.సి. వరకు చదివి తరువాత ఐటిఐ మరియు డి.సి. ఎలక్ట్రికల్ మోటార్లు మరియు జనరేటర్ల వైండింగ్ పనులయందు 5 నుండి 6 ఏండ్లవరకు అనుభవము కలిగియుండవలెను.

7. ఉద్యోగము : ఎలక్ట్రీషియన్ : (కేబుల్ జాయింటర్)
జీతము స్కేలు: రు. 115—7—185
వయస్సు : 35 ఏండ్ల లోపు.
అర్హతలు మరియు అనుభవము: అభ్యర్థులు ఎస్.ఎస్.ఎల్.సి. వరకు చదివియుండి కేబుల్ జాయింటింగ్ పనులందు ముఖ్యంగా APLSTS కేబుల్సులను జాయింటింగ్ చేయుటలో 3 నుండి 5 ఏండ్లవరకు అనుభవము ఉండవలెను.

8. ఉద్యోగము : మెషీన్ ఆపరేటర్లు, టర్నర్లు, మిల్లర్లు, గ్రైండింగ్ మెషీన్ ఆపరేటర్లు వగైరా.
జీతము స్కేలు : 1. రు. 100—6—160
2. రు. 115—7—185.
వయస్సు : 35 ఏండ్ల లోపు.
అర్హతలు మరియు అనుభవము : ఎస్. ఎస్. ఎల్. సి. వరకు చదివియుండి మెషీన్ టూల్ ఫ్యాక్టరీ లేక ఇందుకు సంబంధించిన ఇంజినీరింగ్ పరిశ్రమయందు మెషీ ఆపరేటరుగా 4 నుండి 5 ఏండ్ల అనుభవము ఉండవలెను.

9. ఉద్యోగము : స్టోర్ కీపర్ 'బ'
జీతము స్కేలు : 100—6—160.
వయస్సు : 30 ఏండ్ల లోపు.
అర్హతలు మరియు అనుభవము : మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన అర్హత మరియు ప్రైవేట్ లేక ప్రభుత్వ సంస్థలకుచెందిన పెద్ద ఇంజినీరింగ్ పరిశ్రమందు కనీసం 3 ఏండ్ల అనుభవము ఉండవలెను. టూల్సు మరియు మెషరింగ్ ఇన్‌స్ట్రుమెంట్ వివరములు పూర్తిగా తెలిసియుండవలెను.

10. ఉద్యోగము : జూనియర్ ఇంటెండెంట్ ఆపరేటర్.
జీతము స్కేలు : 100—6—160.
వయస్సు : 30 ఏండ్ల లోపు.
అర్హతలు మరియు అనుభవము : మెట్రిక్యులేట్ లేక దానికి సమానమైన అర్హత మరియు ప్రైవేట్ లేక ప్రభుత్వ సంస్థలకుచెందిన పెద్ద ఇంజినీరింగ్ పరిశ్రమందు కనీసం 3 ఏండ్ల అనుభవము ఉండవలెను. టూల్సు మరియు మెషరింగ్ ఇన్‌స్ట్రుమెంట్ వివరములు పూర్తిగా తెలిసియుండవలెను.

11. ఉద్యోగము : సెమీస్కిల్డ్ వర్కర్లు.
షేపింగ్ మెషీన్ ఆపరేటర్లు, బ్రోచింగ్ మెషీన్ ఆపరేటర్లు, స్లాటింగ్ మెషీన్ ఆపరేటర్లు, పిట్టర్లు, స్క్రాపర్లు, షీట్‌మెటల్ పిట్టర్లు, పెయింటర్లు, పాలర్స్ మేకర్లు, కార్పెంటర్లు, కార్పెంటర్ మెషీన్స్, వెల్డర్లు, బ్లాక్‌స్మిత్తులు, ఎలక్ట్రోప్లేటర్లు, హెడ్ లేబర్లు, టూల్ గ్రైండర్లు, పెట్టర్లు, అయిల్‌మెన్ మరియు క్రేన్ ఆపరేటర్లు.
జీతము స్కేలు : రు. 85—5—135
వయస్సు 30 ఏండ్ల లోపు.
అర్హతలు మరియు అనుభవము : హెచ్.ఎస్.సి. (మల్టీపర్పస్, పరీక్ష ఆయా టెక్నికల్ గ్రూపులో ప్యాసై యుండవలెను. మెషీన్ డ్రాయింగులు చదువకలిగిఆయా వృత్తులందు కనీసము ఒక ఏడాది అనుభవముగలవారికి ప్రాధాన్యత చూపబడును. అనర్హులైన అనుభవములేనివారికి ఒక ఏడాది "వృత్తిశిక్షణ'' ఇవ్వబడును. ఈకాలములోమొదటి 6 నెలలో నెల ఒకటికి రు.70/- మరియు డి.ఏ. తరువాత 6నెలలో నెలఒకటికి రు.85 మరియు డి.ఏ. ఇవ్వబడి విజయవంతంగా సంవత్సరాంతమున శిక్షణ పూర్తికాగానే పై స్కేలులో శాశ్వతము చేయబడుదురు.

12. ఉద్యోగము : పార్క్ లిఫ్ట్‌ట్రక్/EOT క్రేన్/మొబైల్ క్రేన్ డ్రైవర్లు :
జీతము స్కేలు : రు. 85—5—135
వయస్సు : 30 ఏండ్లకు లోపు.
అర్హతలు మరియు అనుభవము: ప్రాథమిక విద్య IX క్లాస్‌వరకు ఉండవలెను. తేలికైనమరియు భారమైన వస్తులచేయు బండ్లను నడుపు లైసెన్సు పొందియుండవలెను. కరెంటుతో పనిచేయు కదిలెడి క్రేన్/పోర్ హెడ్ క్రేన్ (డిపెల్) /బ్యాటరీ పార్క్‌లిఫ్ట్ ట్రక్కు పనిచేయు విధానం తెలిసియుండవలెను. ఈ పనులలో కనీసము ఒక ఏడాది అనుభవము ఉండవలెను.

13 ఉద్యోగము : ఫర్నేస్‌మెన్.
జీతము స్కేలు : 85—5—135.
వయస్సు : 30 ఏండ్లకు లోపు.
అర్హతలు మరియు అనుభవము : VIII తరగతివరకు చదివి యుండవలెను. నూనెతో నుండు ఫర్నేసును, మవుల్డు మరియు కోర్ డ్రైయింగ్ వోవన్స్ పనియు మరియు పౌండరీలోని ఇతర వెల్డింగ్ ఫర్నేసుల పనియు తెలిసియుండవలెను. రికార్డర్లనుండి చెంపరేచర్లను గుర్తించగలిగి నూనెతో నుండు కొలుములు చెంపరేచర్లను క్రమపరచగలిగి యుండవలెను. పౌండరీ లాడిల్స్‌వాడు విధానము మరియు పేరుగల పౌండరీలో తన వృత్తియందు ఒక ఏడాది అనుభవము ఉండవలెను.

14. ఉద్యోగము : మవుల్డింగ్ మెషీన్ ఆపరేటర్లు.
జీతము స్కేలు : 85—5—135.
వయస్సు : 30 ఏండ్ల లోపు.
అర్హతలు మరియు అనుభవము : VIII—వ క్లాసువరకు చదివియుండి వివిధ రకములైన పరికరాలతో మవుల్డింగ్ మెషీనులతో పనిచేయుపద్ధతి తెలిసియుండవలెను. మవుల్డింగ్ మెషీనుమీద మవుల్డులను పూర్తిగా చేయగలిగి స్టిప్లస్క్రుమవుల్డింగ్‌పద్ధతి తెలిసియుండవలెను. మవుల్డులకు మవుల్డింగ్ ఇసుక తయారు చేసుకొనగలిగి పౌండరీలోని మవుల్డులకు స్వల్ప మరామత్తులు చేసుకొనగలిగియుండవలెను. ఫౌండరీలో మెషీన్ మవుల్డింగ్ పనులలో ఒక ఏడాది అనుభవము ఉండవలెను.

15. ఉద్యోగము : ఫైర్‌మెన్ :
జీతము స్కేలు రు. 70—4—110.
వయస్సు : 30 ఏండ్లకు లోపు.
అర్హతలు మరియు అనుభవము : VIII వ క్లాసువరకు చదివియుండవలెను. రాష్ట్ర ప్రభుత్వ ఫైర్‌సర్వీస్ ట్రెయినింగ్ స్కూళ్లలో ఫైర్‌మెన్ ట్రెయినింగ్‌పొంది ఉండవలెను. రాష్ట్ర ఫైర్ సర్వీసునందుగాని లేక పెద్ద పారిశ్రామిక సంస్థయందుగాని కనీసం 3 ఏండ్ల అనుభవము ఉండవలెను.
షరా (1) పైన తెలిపిన ఒక్కొక్క ఉద్యోగమునకు వయోపరిమితులు 1 జూన్ 1966 నాటికి మించకుండా ఉండవలెను.
(2) ఇతర అన్ని అర్హతలు సమానముగ ఉన్నప్పటికిన్ని షెడ్యూల్డు కులములకు/ తెగలకు చెందిన అభ్యర్థులకు ప్రత్యేకత చూపబడును.
(3) ఎక్కువ విద్యాయోగ్యతలు గలిగి అయా ఉద్యోగములకు తగియున్న అభ్యర్థులకు హెచ్చు స్కేలు జీతమియ్యే విషయములో కంపెనీ వారికి అధికారము గలదు. మరియు ఇట్టి వారి విషయంలో అర్హతలు, అనుభవము, వయస్సు విషయమై కొంత సడలింపులు కూడా చూపబడవచ్చును.
(4) స్కూలు లేక కాలేజీ అధికారులచే రిజిష్టరు చేయబడిన వయస్సుగాని లేక కంపెనీ మెడికల్ ఆఫీసరుచే గాని లేక కంపెనీ అధికారము గల డాక్టర్ల బృందముచే గాని నిర్ణయింపబడిన వయస్సు గాని ఆధారముగా తీసుకొనబడును.
(5) అన్ని ఉద్యోగములకు కంపెనీ రూల్సు ప్రకారము డి. ఏ. యివ్వబడును.
గవర్నమెంట్ ఆఫ్ ఇండియా లేక క్యాబీ—గవర్నమెంటు ఆఫ్ ఇండియా సర్వీసులందు గాని లేక గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పారిశ్రామిక సంస్థలందుగాని లేక రాష్ట్ర ప్రభుత్వం లేక రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, నీటియందు పనిచేయువారు తమ దరఖాస్తులను తమ డిపార్ట్‌మెంటు అధికారుల ద్వారా పంపుకొనవలెను.
ఇంటర్వ్యూలు హైదరాబాద్ నందుగాని లేక బెంగుళూరునందుగాని జరుపబడును.
బయట పూర్లలో నివసించు అభ్యర్థులను ఇంటర్వ్యూ కొరకు ఎన్నుకోబడిన యెడల కంపెనీ రూల్సు అనుసరించి వారికి రాయపోను రైలు ఖర్చులు యివ్వబడును.
దరఖాస్తు ఫారములు కావలసిన వారు జనరల్ మేనేజరు, హిందూస్థాన్ మెషీన్ టూల్స్ లిమిటెడ్, నరసాపూర్‌రోడ్, హైదరాబాద—37 వారికి రు. 0—50 (యాభై పైసలు మాత్రం) విలువగల క్రాస్డ్ పోస్టల్ ఆర్డరు 'హిందూస్థాన్ మెషీన్ టూల్స్‌లిమిటెడ్, హైదరాబాద్' వారి పేరున జి. పి. ఒ. హైదరాబాద్‌నందు చెల్లింపబడునట్లుగా పంపుతూ వాటిని స్వంత అడ్రసు గల స్టాంపు అంటించిన 9''x4''ం కవరులో పాటు జతపరిచి 19—5—66 తేదిన గాని లేక అంతకు ముందుగాని చేరునట్లు పంపి దరఖాస్తు ఫారములు పొందవచ్చును. మనియార్డర్లు, పోస్టల్ స్టాంపులు అంగీకరింపబడవు.
పూర్తి చేయబడిన దరఖాస్తు ఫారములు దిగువ సంతకము చేసినవారికి 2—6—66 తేదీన లేక అంతకు ముందుగా అందునట్లు పంపవలెను. కవరు మీద అడ్రసును స్పష్టముగా వ్రాయుచూ దరఖాస్తు చేయు ఉద్యోగము పేరు కూడా తెలుపవలెను.

అభ్యర్థులకు ఎట్టి ఉత్తరములు దరఖాస్తులు అందుకొను గడువుకు తరువాత ఒకనెల దినములలోగా రానియెడల, అట్టి వారిని నెట్టుకు, మరియు బస్‌టర్వ్యూలకు పిలువనందుటకు హక్కులుండవలయును. ఇంటర్వ్యూలు వగైరాల విషయమై అభ్యర్థులు నుండి యెట్టి ఉత్తరాలు ప్రత్యుత్తరములూ అంగీకరింపబడవు.

జనరల్ మేనేజరు.

కాకినాడ పారిశ్రామిక ప్రదర్శనము
తప్పక వచ్చి చూడండి!
తేది 12—5—66 సాయంత్రము 5 గంటలకు
గౌ॥ డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి
(ఆంధ్రప్రదేశ్ ఆర్థిక & పరిశ్రమల మంత్రి)
గారిచే ప్రారంభింపబడుతుంది.
కాకినాడ, ఆంధ్రప్రదేశ్ } మీర్ జాఅన్వర్ జేగ్, కన్వీనర్, సెక్రటరీ & స్పెషల్ ఆఫీసరు. కాకినాడ మునిసిపాలిటీ

బహిరంగ వేలము
కడెం జనరల్ స్టోర్స్‌వద్ద ఈ క్రింద తెలిసిన ఉపయోగములోలేని మోటారుబండ్లను మరియు తుక్కువస్తువులను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం. 1 జి. ఎస్. సి. పి., కడెం, పెద్దూరు పోస్టు, ఆదిలాబాద్‌జిల్లా వారిచే బహిరంగ వేలములో 20—6—66 తేదీన ఉదయం 10 గంటలనుండి విక్రయింపబడును.

1.	నీటిని శుభ్రముచేయు యూనిట్—మిటిరిటెస్ట్.	...	1 నెంబర్లు.
2.	పోర్డ్‌వాటర్ టాంకర్ 800 గాలన్లు కెపాసిటి.	...	1 ,,
3.	పెట్రోల్ డాడ్జి 5 టన్నులు.	...	1 ,,
4.	గాస్‌ప్లాంట్‌తోకూడిన షెవర్లట్ వెహికల్.	...	1 ,,
5.	పోర్డ్‌వారి—మిటిరిటెస్ట్.	...	1 ,,
6.	మాక్‌ట్రక్ 10 టన్నులు.	...	6 ,,
7.	బి. ఎం. సి. డంపర్ 3 నుండి 5 టన్నుల వరకు	...	2 ,,
8.	మోరిస్ కమర్షియల్ ట్రాక్టర్.	...	2 ,,
9.	పోర్ట్‌ట్రక్ 7 టన్నులు.	...	3 ,,
10.	డీసెల్‌డాడ్జి 5 టన్నులు.	...	1 ,,
11.	షెవర్లెట్ వ్యాన్ 1942 మోడల్.	...	1 ,,
12.	పెట్రోల్ డాడ్జివాన్ 5 టన్నులు.	...	1 ,,
13.	ఫోర్డ్ వి. 8 మోడల్ 1943	...	1 ,,
14.	క్రిస్లర్ సడన్ కార్ మోడల్ 1932.	...	1 ,,
15.	ఒక్కొక్కటి 8 టన్నులకు ప్రాగుపెట్టబడిన ఇనుప తుక్కు.	...	8 ,,
16.	1.5 కె. డబ్ల్యు. జెనరేటింగ్‌సెట్.	...	4 ,,

ఆసక్తికలవారు కడెం జనరల్ స్టోర్‌యార్డునద్ద పనిచేయురోజులలో పై వస్తువులను తనిఖీచేసుకొనవచ్చును.

అమ్మకపు షరతులు
1. వేలములో పాల్గొని పాడదలచినవారు ధరావత్తుగా రు. 500/— లొకమును వేలము జరుపు తేదిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం.1, కడెం వారివద్ద డిపాజిట్ చేయవలెను.
2. సాధారణముగా హెచ్చుపాటకు వేలము కొట్టివేయబడును. కాని ఏకారణము తెలుపకయే ఏ పాటమ్మకాని నిరాకరించుటకు వేలము జరుపు అధికారి రిజర్వు చేసికొనియున్నారు.
3. విజయము పొందని పాటదారుని ధరావతుసొమ్ము తిరిగి యిచ్చివేయబడును. విజయము పొందిన పాటదారు చెల్లించిన మొత్తము జమచేసికొనబడును.
4. తగుమైన అధికారిచే వేలము ఆమోదింపబడునంతవరకు అమ్మకము పూర్తిఅయినట్లు భావించరాదు. సదరు అధికారిచే ఏ కారణము తెలుపకయే అమ్మకము రద్దుచేయబడవచ్చును.
5. వేలము జరుపు అధికారిచే పాట ఆమోదించబడిన వెంటనే పాటదారుడు వస్తువులను తీసుకొనిపోవుటకుముందుగా పూర్తి పైకమును చెల్లించవలెను.
6. పై తెలిపిన 5 వ షరతును పాటదారుడు సక్రమముగా పాటించలేకపోయినప్పుడు అమ్మకము రద్దుచేయబడి, అతను చెల్లించిన ధరావతుసొమ్ము, యితర మొత్తములను భుక్తపర్చుకొనబడి తిరిగి వేలము జరుపబడును.

(ఎస్. ప్రభాకర్)
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పి. డబ్ల్యు. డి., కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం. 1.
జి. ఎస్. సి. పి., కడెం, ఆదిలాబాద్‌జిల్లా (ఆంధ్ర) }

స్వర్ణ నియంత్రణపై పునఃపరిశీలన: రాజ్యసభలో ఆర్థికమంత్రి హామీ

న్యూఢిల్లీ, మే 12

స్వర్ణనియంత్రణ విధానాన్ని ప్రభుత్వం పరిశీలించగలదని ఆర్థిక మంత్రి శ్రీ శచీంద్ర చౌధురి నేడు రాజ్యసభలో పునరుద్ఘాటించారు.

స్వర్ణనియంత్రణ విధానాన్ని గురించి మంత్రివర్గ సహచరులతో చర్చించి, వారి అభిప్రాయాలను తెలుసుకోగలనని కూడా ఆయన చెప్పారు.

ఫైనాన్స్‌బిల్లుపై జరిగిన చర్చకు శ్రీ శచీన్ చౌధురి సమాధానమిస్తూ, స్వర్ణ నియంత్రణ ఉత్తరువువల్ల మంచిప్రయోజనం కల్గినదని, అందుచేత స్వర్ణనియంత్రణ ఉత్తరువువల్ల మంచే జరుగుతున్నదని తాను వ్యక్తిగతంగా భావిస్తున్నానని ఆయన అన్నారు.

స్వర్ణనియంత్రణను ఉపసంహరించి వేసే పట్లయితే ప్రకటించబడని బంగారం పుష్కలంగా వస్తుందని చెప్పవచ్చునని ఆయన తెలిపారు. దేశంలో బంగారం ఉత్పత్తి చాలా తక్కువగా వున్నందువల్ల, బంగారాన్ని సంపాదించడం కోసం ప్రజలు అదనంగా సొమ్ము ఖర్చు పెట్టకుండా వుండడం వాంఛనీయమని ఆయన అన్నారు.

నియంత్రణ ఉత్తరువు అమలులోనే వున్నట్లయితే, బంగారాన్ని అక్రమంగా దాచకుండా నిరోధించవచ్చునని, ఈ ఉత్తరువు లేకపోయినట్లయితే దొంగవ్యాపారం ఎక్కువగా జరగగలదని ఆయన చెప్పారు. కాని దొంగ వ్యాపారం అసలు జరగడం లేదని తాను అనలేనన్నారు.

—:o:—

రాజస్థాన్ కాంగ్రెస్‌లో వర్గ నిర్మూలనకు కృషి
సుఖాడియా వివరిణ

జైపూర్, మే 11 : రాజస్థాన్ కాంగ్రెస్‌లో నువ్వర్తమాన వాతావరణం నెలకొల్పటానికి శాయశక్తులా కృషిచేయగలమని, కాని తమ కృషి విజయవంతం కావటం తమ ఒక్కరి మీదే ఆధారపడి లేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నిన్న యిక్కడ అన్నారు.

రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ కుంభరామ్ ఆర్య తమను కలుసుకున్నారని, శ్రీ సుఖాడియా చెప్పారు. అయితే తాము శ్రీ ఆర్యతో ఏ విధమైన చర్చలు జరిపారో ఆయన వెల్లడించలేదు.

మంత్రివర్గంలో మరికొందరి చేర్పువల్ల మంత్రులకు బాధ్యత పెంచుటకు కలసాలో తమకు అర్థం కావటం లేదని శ్రీ సుఖాడియా అన్నారు. పార్టీ పోలియోల కేటాయింపులో ఏకగ్రీవత్వం సాధించటం సాధ్యంకాదన్నారు.

రాష్ట్రకాంగ్రెస్‌లోని వివిధ వర్గాలను సన్నిహితం చేయటానికి తాము ఎల్లప్పుడూ ప్రయత్నించామని ఆయన చెప్పారు. గ్రూపు తత్వాన్ని తొలగించాలన్న తమ కోరికను అమలరించి శ్రీ ఆర్యను మంత్రివర్గంలోకి తీసుకొనటం జరిగిం దన్నారు.

—:o:—

సరిహద్దుల్లో దొంగరవాణా
రెండేళ్ళలో రు.2లక్షల వస్తువుల పట్టివేత

కలకత్తా, మే 11 : తూర్పుప్రాంతంలో 2000 మైళ్ళ పొడవునాగల భారత—పాకిస్తాన్ సరిహద్దులో గత రెండు సంవత్సరాలలో 20 లక్షల విలువగలిగిన దొంగవస్తువులను కస్టమ్స్ అధికారులు, పోలీసు అధికారులు స్వాధీనం చేసుకొన్నారని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

అక్రమవస్తురవాణాకు కారకులైనవారిని 200 మందికిపైగా యీ సందర్భంలో అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

ఈ సమస్య తీవ్రతను గురించి నేడు జరిగిన ఒక సమావేశంలో పోలీసు ఉన్నతాధికారులు, కేంద్ర పరిశోధనశాఖ ప్రధానాధికారి శ్రీ ఎస్. బి. సేతీ చర్చలు జరిపారు.

నేరస్థులను పట్టుకొనటంలో పోలీసులు ఎదుర్కొంటున్న కొన్ని యిబ్బందులను తొలగించాలని కేంద్రాదికి విజ్ఞప్తి చేయటానికి యీ సమావేశంలో నిశ్చయించారు.

మధ్యవర్తి తీర్పుకు పారిశ్రామిక వివాదాలు
ప్రభుత్వ వైఖరిపై కార్మికుల యజమానుల విమర్శ

సిమ్లా, మే 11: పారిశ్రామిక వివాదాలు మధ్యవర్తి తీర్పునకు నివేదించే విషయంలో ప్రభుత్వం తన విచక్షణాధికారాన్ని దురుపయోగపరుస్తున్నదని ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న ఒక సదస్సులో యజమానులు కార్మికుల ప్రతినిధులుభయులూ విమర్శించారు.

పారిశ్రామిక వివాదాల చట్టంద్వారా దత్తమైన విచక్షణాధికారాన్ని, అట్టి వివాదాల దీర్ఘకాల చర్చలద్వారా పరిష్కారమయ్యేందుకు దోహదం చేయటానికి, నిరంకుశాధికారి నిర్ణయాల నివారణకు ఉపయోగించాలని 5 గంటలసేపు జరిగిన చర్చలో అధికసంఖ్యాకుల అభిప్రాయంగా వ్యక్తపడినది.

విచక్షణాధికారాలను న్యాయంగా ఉపయోగించేలా చేయాలని అదేక సూత్రాలు అవసరమైతే వీర్వరపడచ్చు. పరిస్థితి త్వరితగతి నిర్ణయానికి నివేదించేముందు అందుకుగల కారణాలను పేర్కొనాలని అదేవిధంగానే అలా చేయకపోవటానికి కారణాలను కూడా తెలపాలని కోరాలని సూచనలు వచ్చినవి.

ఇట్టి వివాదాలవల్ల ప్రస్తుతపు అన్యాయాలు తొలగగలవని పరిష్కార వ్యవస్థనికి నివేదించేముందు ఉభయపక్షాలవాదాన్నిపూర్తిగా వినే ఏర్పాటు జరగాలనీ తాతా బిరన్ స్టీల్ అధిపతి శ్రీ ఆర్. యస్. పాండి సూచించారు.

ప్రభుత్వం తన విచక్షణాధికారాన్ని ఉపయోగించటంలో క్రమసంస్థితి లేదనీ, రాజకీయ ప్రయోజనాలతో నిర్ణయిస్తున్నారని సదస్సులో పాల్గొన్న పలువురు విమర్శించారు.

అగ్నిబాధితులకు సహాయం
విశాఖలో విజయవాడ సబ్‌కలెక్టర్ విజ్ఞప్తి

విజయవాడ, మే 11: ఈ పట్టణంలో అగ్ని ప్రమాద బాధితులు సర్వస్వాన్నీ కోల్పోయారని విశాఖలో యున్నవలసిందని పౌరులకు యీ పట్టణ సబ్‌కలెక్టర్ విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆదుకున్న యీ విజ్ఞప్తిలో యిలా పేర్కొన్నారు: "ఈ పట్టణంలోని అగ్ని ప్రమాద బాధితులకు డబ్బురూపంలోను, వస్త్రరూపంలోను విశాఖలో యిచ్చే ఉదారత్వాదులు చాలా మంది ఉన్నారు. ఈ క్రింది పేర్కొన్న వస్తువులను విజయవాడ తాలూకాలోనూ, పురపాలకసంఘ కార్యాలయాలలోనూ యివ్వవలసిందిగా కోరుతున్నాము. ఈ రెండు చోట్ల యీ సహాయ కార్యక్రమాలను అందుకో నేందుకు డిప్యూటీ తహసీల్‌దార్లను నియమించడానికి నిర్ణయాలు జరుగుతున్నాయి.

అగ్ని బాధితులకు వారున్న చోటనే బియ్యము సరఫరా చేయడానికి కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

పురపాలక కార్యాలయంలోని రెవిన్యూ ఉద్యోగి క్రిష్ణులంకలోని ప్రాంతాలను, తాలూకాఫీసులోని ఉద్యోగ ఇతర ప్రాంతాలను మాస్టారు.

బియ్యం, పప్పులు, బట్టలు, దుస్తులు వెదురు ముక్కలు గృహ నిర్మాణ సామగ్రి పాత్రలు, రొక్కం విశాఖముగా యివ్వవలసిందని కోరుతున్నాము".

—:o:—

అమెరికాలో చర్చలపై పార్లమెంటులో నేడే మహతా ప్రకటన
వాషింగ్టన్ జోక్యం లేదని వివరణ

న్యూఢిల్లీ, మే 12 : అమెరికాలోనూ, ప్రపంచబ్యాంకు అధికారులతోనూ తాము జరిపిన చర్చల గురించి రేపు పార్లమెంటులో తాము చేయబోయే ప్రకటనకు ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు ఆమోదం తెలిపారనటం, వాషింగ్టన్‌నుండి ఆమోదంకోసం తాము వేచివున్నామనటం పూర్తిగా అబద్ధం అని నేడు లోక్‌సభలో ప్రణాళికామంత్రి శ్రీ అశోక్‌మెహతా అన్నారు.

తమ ప్రకటనకు తుదిరూపం యివ్వటం పూర్తి అయిందనీ, ప్రధానితోనూ, మంత్రివర్గ సహచరులతోనూ సంప్రదించిన పిమ్మటనే యీ ప్రకటన రూపొందించామని శ్రీ మెహతా అన్నారు.

కొన్ని సరిహద్దు ప్రాంతాలలో మాత్రమే దేశ రక్షణ చట్టం
—సందా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 11 దేశ రక్షణ నిబంధనలను కేవలం సరిహద్దు రాష్ట్రాలలో కొన్నింటికి మాత్రమే అమలుజేయడం జరుగుతుందని నేడు లోక్‌సభలో దేశ యాంత్రికమంత్రి శ్రీ సందా చెప్పారు.

ఈ విషయంపై ప్రశ్నల పరంపరకు నేడు సమాధానమిచ్చిన శ్రీ సందా పరిహద్దు రాష్ట్రాలలో ప్రత్యేకించి ఒక సమస్య ఉత్పన్నమైన చోట్ల ప్రాంతాలకు మాత్రమే, దేశరక్షణ నిబంధనలను ఎత్తివేయటం అమలు చేయ మన్నట్లు చెప్పారు.

అమలు చేస్తున్న పరిమిత ప్రాంతాలలో కూడా వీటిని కేవలం జాతీయ భద్రతకు అవసరమైనంత వరకు మాత్రమే వాడుతారని దేశీయాంగమంత్రి అన్నారు.

ఇదిగాక, యీ నిబంధనల అతిక్రమణ, ఉల్లంఘన జరగకుండా చూసేటందుకు పరిస్థితి అవసరమైన ప్రాంతాలలో అమలు చేస్తామని దేశీయాంగమంత్రి చెప్పారు.

డి. ఏ. పెంపుపై
కేంద్రదండగరు నిధులు లేవని
రాజ్యసభలో భగత్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 12 : కేంద్రప్రభుత్వం దగ్గర నిధులు అపరిమితంగా లేవని, అందుచేత ఉద్యోగులకు కరవుభత్యాన్ని పెంచడం కోసం రాష్ట్రాలకు ఎలాంటి సబ్సిడీలు యివ్వజాలదని ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ ఆర్. భగత్ నిన్న రాజ్యసభలో శ్రీ సుందర్ సింగ్ భండారీ సమాధానంగా చెప్పారు.

కరవుభత్యం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల మధ్య అంతా తేడా వుందుకు ఫిర్యాదులు వచ్చిందని శ్రీ ఎ. జి. రాజపాండేతోసహా పలువురు సభ్యులు అన్నారు. ఒకే ప్రాంతంలో పనిచేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది, సరకులను ఒకే ధరకుకొనగలేదనీ అసంతృప్తి వారిది.

THERE IS NO BETTER PEN AT THE PRICE IN THE MARKET

Available in various colours at all leading stores.

MFRS:
MOTIRAM HARKRISHINLAL
223-CUTLERY BAZAR, BOMBAY-3
PHONE: 323551 GRAMS: TWINPEN

కావలెను

ప్రతిరోజూ తెల్లవారు జామున మరియు సాయంత్రం కాలములో ఆంధ్రపత్రిక దినపత్రికలు, వార పత్రికలు మరియు భారతి మాస పత్రికలు విజయవాడ పట్టణములోను, పరిసర గ్రామములలోను తిరిగి అమ్ముకొనేవారు కావలెను. మంచి కమీషన్ యివ్వబడును.

(నుమారు రు. 60లు పైన, మరియు రు. 100లుపైగా ప్రతి నెల సంపాదించవచ్చును.) మరియు ఉదయంపూట, సాయంత్రంపూట (పార్ట్ టైమ్‌గా పని) ఇంటింటికి తిరిగే చదువుకున్న కావ్వానర్లు కావలెను. మంచి ప్రతిఫలము యివ్వబడును. నేరుగా సంప్రతించండి. ఉత్తరప్రత్యుత్తరములు జరుపబడవు.

నిమ్మగడ్డ
వెంకటకృష్ణారావు & సన్స్,
ఏలూరురోడ్, విజయవాడ.

కావలెను

టి.జి.ఎల్.వి. హైస్కూలు, ఆదవాని

పైన్సు బి. ఇడి. 2, సోషల్ బి. ఇడి. 2, లెక్కలు బి. ఇడి. 2, తెలుగు పండితులు గ్రేడు I—2, తెలుగుపండితులు గ్రేడు II-1 డ్రాయింగ్ ఇన్‌స్ట్రక్టరు 1, డ్రాయింగు మాస్టర్ 1. పర్మనెంటు ఉద్యోగములు. అర్హులు 18—5—66లోపలకరస్పాండెంటుకు వంపుతూ కర్నూలు డి. ఇ. ఒ. గారికి దరఖాస్తు కాపీ పంపవలెను.

శావలయును

రు. 200—250—300 లపై మా కాలేజీలకు అనుభవజ్ఞులైన లెక్చరర్లు, పి. యు. సి., మెట్రిక్ తరగతులకు అన్ని సబ్జక్టులలో కావలెను. ప్రిన్సిపాల్, శాంతా ట్యుటోరియల్ కాలేజి. బ్రాడీపేట, గుంటూరు—2.

రేడియో ఇంజినీరింగ్ : గవర్నమెంటు I.S.L.C కోర్సు, చక్కని ఉద్యోగావకాశములు మా పూర్వ విద్యార్థులు రైల్వేలోను, సివిల్ ఏవియేషన్‌లోను, పోలీసు వైర్‌లెస్ వగైరా యందు పనిచేయుచున్నారు. భువది వీండ్ల అనుభవముతో, దక్షిణ ఇండియాలోని ప్రథమ శ్రేణి సంస్థచే శ్రేష్టమైన శిక్షణ ఇవ్వబడుచున్నది. National Radio Television Institute, (Govt. Recognised) Venkatesa Agraharam, Near Tank, Mylapore, Madras-4 ప్రాస్పెక్టస్ 0—50పై. ఫోన్ : 72381.

నోటీస్

ఖమ్మం జిల్లా ఇల్లెందు తాలూకా కోయగూడెం గ్రామంలో మా తాత శ్రీబికాజీ దాదాబాయిగారి పేర ఈ దిగువ సర్వే నెంబర్లు 27, 28, 29, 30, 31, 32, 33, 34, 36, 38, 39, 40, 122, 126, 138, 139 140, 141, 142, 143, నట్టా వుండి గత 20. సంవత్సరాలుగా కొమురారం పాలారాంగ్రాము రైతులు సేద్యములోనుండిన పై సర్వే నెంబర్లు పై సంపూర్ణమైన వారసత్వపు హక్కు కలిగియుండిన మేము ఈ భూమిని అమ్మి విక్రయధనం పొంది ఇల్లెందు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 1966 జూన్ నెల 7 వ తేదీన రిజిస్టర్ పట్టా చేయించి ఇవ్వనున్నాము గావ ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఏలాంటి అభ్యంతరమున్న యెడల 1—6—66 వ తేదీ మధ్యాహ్నం వరకు ఈ దిగువ చిరునామాకు సరియైన కారణాలతో తెలియపరచగలరు. తదుపరి వచ్చే ఏలాంటి అభ్యంతరములు చెల్లనేరవు. ఇట్లు

1. జప్సూసిడ్ డిసోసా ఇటాలియ తండ్రి దేవిసా దాదబాయి ఇటాలియ. 2. గుల్లాటాటా తండ్రి దేవిసాదాదాబాయి ఇటాలియ, సికింద్రాబాద్. చిరునామా :

జప్సూసిడ్ డిసోసా ఇటాలియ, ఆనందభవన్ మూడో వల్లి, సి.ఇ.సికింద్రాబాద్. ఫోన్ నెంబర్ 72156

చైనా ప్రేల్చినఅణ్వస్త్రం శక్తి 130కిలోటన్నులు

—అమెరికా అంచనా

వాషింగ్టన్, మే 11: చైనా ప్రేల్చిన మూడవ అణ్వస్త్ర శక్తి 130 కిలోటన్నులు ఉండవచ్చునని రేడియోధార్మిక శక్తి ప్రాథమిక విచారణవల్ల తెలుస్తోందని అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది.

1964—65 లో చైనా జరిపిన ప్రేలుడుంకన్నా యిది పెద్దది.

ఈ పరీక్షలో తేలినశక్తి అమెరికా అంచనాను మించివుంది. ఈప్రేలుడును ధర్మోన్యూక్లియర్ బాంబుగా అమెరికా పరిశీలించేది, కేవలం చెప్పడానికి విదేశాంగ శాఖ ప్రతినిధి నిరాకరించారు.

ఈ విషయమై మరికొంత పరిశోధన జరగాలని అమెరికా నిపుణులు భావిస్తున్నారు.

చైనాబాంబ్ ధూళి

జపాన్‌లో కనుగొన్నట్లు శాస్త్రజ్ఞుల ప్రకటన

టోక్యో, మే 11 : చైనా అణ్వస్త్రాన్ని ప్రేల్చి మూడు రోజులే అయినా, అణుధూళి వడటం, రేడియో ధార్మిక ధూళి ప్రసరణ జరుగుతున్నట్లు జపాన్ శాస్త్రవేత్తలు నేడు ప్రకటించారు.

ఈ ప్రయోగ రూపకి తెందిన 29 పెద్ద ధాతు ధార్మిక కణాలు మీగాత విశ్వ విద్యాలయం రసాయనిక పరిశోధన విభాగం వారు కనుగొన్నారు. పైగా యీ ధార్మిక కణాల శక్తి వెనుకటి వాటికంటే బలవత్తరమైనవని తెలుస్తోంది. నేటి ఉదయం పడ్డ వానలో కూడా ధాతు ధార్మిక శక్తి ఉన్నట్లు కనుగొనబడ్డది.

నేపాల్ వ్యాఖ్య

ఖాట్మాండూ, మే 11 : చైనా అణ్వస్త్రం ప్రేలుడుకు సంబంధించి, నేడు నేపాల్ వ్యాఖ్యానం చేస్తూ అణ్వస్త్ర పాటవ పరీక్ష యెక్కడ జరిగినా అది తమకు విచారకరమైనదేనని పేర్కొన్నది.

ఆయుర్వేద విశిష్టత

శాస్త్రజ్ఞులు పరిశోధించి తెలియచేయాలని నందా సూచన

న్యూఢిల్లీ, మే 10 : దేశీయాంగ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, "భారతదేశంలోని పురాతన వైద్య పద్ధతుల గురించి పరిశోధన గావించటం నేడు అత్యంతావశ్యకం" అని ఉద్ఘాటించారు.

శాస్త్రజ్ఞులు విజ్ఞాన శాస్త్ర రంగములను విస్తృత పరిచి పురాతన వైద్య పద్ధతిని వివరించవలసి ఉంటుందన్నారు.

"ఆయుర్వేద అభిమానులు మాతన వైద్య విజ్ఞానం సముపార్జించటం జరగవచ్చు. కాని ఆ పురాతన వైద్యంలో ఏమీ లేదని ఎందుకూ కొరగాదని అనటం పొరపాటు" అన్నారు శ్రీ నందా.

ఇండియన్ పార్లమెంటరీ అండ్ సైంటిఫిక్ కమిటీ సమావేశంలో "ప్రాచీన ఆధునిక వైద్య పద్ధతులు" గురించి శ్రీ నందా ప్రసంగించారు.

"గ్రామాలలో వేరాది పాటక జనులు ప్రాచీన వైద్య పద్ధతికి అంటిపెట్టుకొని ఉంటున్నారు. దానిని అవసరించటం వారు పేదవారవటం మూలానకాదు" అని దేశీయాంగ మంత్రి చెప్పారు.

ఆయుర్వేదం చిటుకు అనంతర కాలపు విజ్ఞానశాస్త్ర అభివృద్ధి దృష్ట్యా కొలవటం తప్పు అన్నారు.

భారతీయ వైద్య శాస్త్రజ్ఞుల మండలి అధ్యక్షులు డాక్టర్ పి. బి. పండిత్ మాట్లాడుతూ పూర్వం పల్లెల్లో పట్టణాలలో ప్రజలకు ఆయుర్వేదం ఎలా ఉపకరించిందో కనుగొనటం అవసరం అన్నారు.

భారతీయ వైద్య మండలి అధ్యక్షులు డాక్టర్ శాంతిలాల్ పి. షేత్ మాట్లాడుతూ, నవీన వైద్య పద్ధతిలో ప్రాచీన పద్ధతిలోని మేలైన అంశాలను మేళవిస్తే తప్ప కేవలం ఆ రెండు పద్ధతులన్నై చర్చ వాగ్రూపంలోనే ఉండి పోగలదని పేర్కొన్నారు.

భారతీయ వైద్య పరిశోధన మండలి డైరెక్టరు కర్నల్ బి. ఎల్. తనేజా, అఖిల భారత వైద్య శాస్త్రాల సంస్థ డైరెక్టరు, డాక్టర్ కె. ఎల్. దిగ్ కూడా, ప్రస్తుత పద్ధతి ఉపకరించ గల విషయాలు ప్రాచీన వైద్య పద్ధతిలో ఏమయినా ఉన్నవేమో కనుగొనడం అవశ్యకమని నొక్కి చెప్పారు.

ఒక విధమైన కొత్త పద్ధతి ఉపయోగించి యదార్థం తెలుసుకోవాలని డాక్టర్ షేత్ సూచించారు.

ఎస్. ఎస్. పి., రిపబ్లికన్ పార్టీల ఎన్నిక పొత్తు

హిస్సార్, మే 11 : హరియానా రాష్ట్రంలోని, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, బీహార్ రాష్ట్రాలలోను వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌తో పాటే తలపడుటకు రిపబ్లికన్, సంయుక్త సోషలిస్టు పార్టీలు ఎన్నికపొత్తును ఏర్పాటు చేసికొన్నాయని శ్రీ బి. డి. హార్య (రిపబ్లికన్), శ్రీ మణిరాం బాగ్రి (ఎస్. ఎస్. పి) ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు.

ఈ పొత్తుకు సంబంధించిన వివరాలను

అశోక మెహతాపై హక్కుల తీర్మానం

లోకసభలో ప్రతిపాదనకు రేణుచక్రవర్తి నోటీసు

న్యూఢిల్లీ, మే 11 : తమ అమెరికా పర్యటనపై ప్రణాళిక శాఖామంత్రి శ్రీ అశోక్‌మెహతా భారత పార్లమెంటులో చేయవలసిన ప్రకటన ముసాయిదాను ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు జార్జ్ వుడ్‌కు చూపారని, అమెరికా అధ్యక్షుడు జాన్సన్ కాంగ్రెస్‌కు సందేశం పంపే సమయంలో పాటు తమ ప్రకటనను పార్లమెంటులో చేయడం శ్రీ మెహతా అలస్యం చేశారని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలపై లోకసభ సభ్యులు నేడు తీవ్ర అభ్యంతరం తెలిపారు.

ఈ విషయమై శ్రీమతి రేణుచక్రవర్తి సావధాన తీర్మానాన్ని అందజేశారు. అయితే, తమ పర్యటనపై ప్రణాళికా మంత్రి ప్రకటనను పనే వరకు యీ తీర్మాన ప్రతిపాదనపై తమ తీర్పును ఖండం సభాపతి వాయిదా వేశారు.

శ్రీ అశోక్‌మెహతా తమ ప్రకటనను ఈ నెల 13వ తేదీన చేస్తారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా తెలియ జేశారు.

—:o:—

జూన్‌లో రాష్ట్ర విద్యా మంత్రుల సమావేశం

త్రివేండ్రం, మే 11: రాష్ట్ర విద్యా మంత్రుల సమావేశం జూన్ 18, 19 తేదీలలో మద్రాసులో జరుగుతుంది. ఈ సమావేశానికి కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా అధ్యక్షత వహిస్తారు.

ఆర్థికశాఖకార్యదర్శిపై వచ్చిన ఆరోపణలు

స్వయంగా విచారించి ప్రకటన చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి హామీ

న్యూఢిల్లీ, మే 11: ఆర్థిక మంత్రిత్వ శాఖకార్యదర్శి ఒకరు కస్టమ్స్ సంబంధమలకు సంబంధించి అతి తీవ్రమైన ఉల్లంఘనలు చేశారు అని ఒక సభ్యుడు చేసిన ఆరోపణలను తాము స్వయంగా విచారించి తదుపరి ఒక ప్రకటన చేయగలమని ఆర్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి నేడు రాజ్యసభలో చెప్పారు.

అంతకు పూర్వం కాంగ్రెసు సభ్యుడు అయిన శ్రీ చంద్రశేఖర్, త్వరలో బబ్బల్‌కు రాయబారిగా వెళ్లనున్న- ప్రస్తుతం ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శి అయిన ఒక వ్యక్తి ఒక కోటి రూపాయల విలువ మేరకు 'అక్రమ దిగుమతి' రవాణా వ్యవహారాలతో ముడి పడివున్నట్లు ఆరోపించారు. అంతే కాదు పబ్లిక్ అకౌంట్స్ కమిటీవారు తమ 5 వ నివేదికలో యీ విషయం ప్రభుత్వం దృష్టికి కూడా తెచ్చివున్నారని ఆ సభ్యుడు అన్నారు.

మే 18 వ సభ వాయిదాపడేలోగా, ఆర్థిక మంత్రి యీ విషయమై నేడైనా ప్రకటన చేస్తారా అని ముల్కా గోవిందరెడ్డి అడిగారు.

శ్రీ చంద్రశేఖర్ చేసిన ఆరోపణలు ముఖ్యంగా ఎగుమతి అభివృద్ధి పథకం క్రింద దిగుమతి లైసెన్సుల మంజూరుకు సంబంధించినవి. వీటిని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదిక పేర్కొన్నది.

అప్పుడు మంజూరైన లైసెన్సులవల్ల దేశానికి రిజర్వేషనుల ప్రమేయం ఒక కోటి రూపాయలదాకా నష్టమైనదని తెలిసిందట.

పెక్కుదేశాలచే అణుశక్తి యుద్ధ ప్రయోజనాలకు వినియోగం

తగిన హామీ లేకపోతే సంతకమని అణ్వస్త్ర దేశాలకు ఫారత్ హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 11: అణ్వస్త్రవ్యాప్తి నిరోధక సిద్ధాంతానికి కట్టుబడి ఉండడంవల్ల ఎలాంటి యిబ్బంది కలుగదని అణ్వాయుధాలు లేని దేశాలకు హామీలు రాకపోతే, పెక్కు దేశాలు తమ అణుశక్తి అభివృద్ధి కార్యక్రమాలను శాంతికేకాకుండా ఇతర ప్రయోజనాలకు కూడా అమలుచేసే అవకాశం ఉన్నదని ప్రధాన అణుశక్తి దేశాలను విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు హెచ్చరించారు.

చైనా కొత్త అణ్వస్త్ర పరీక్ష వల్ల ఏర్పడిన పరిస్థితిపై రాజ్యసభలో సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానం యిచ్చిన అనంతరం సభ్యులు అడిగిన ప్రశ్నలకు శ్రీ స్వరణ్‌సింగ్ జవాబిస్తూ పై విధంగా చెప్పారు.

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకే వినియోగించడం అన్న ప్రభుత్వ దృక్పథాన్ని, చైనా అణుశక్తి పాటవం పెంపు దృష్ట్యా విడనాడాలని సభ్యులు కోరారు.

మన అణుశక్తి విధానాన్ని రూపొందించడంలో అత్యంత ముఖ్యమైన పాత్ర వహించేది మనదేశ పరిపాలకుల లక్ష్యమే అని శ్రీ స్వరణ్ సింగ్ హామీ యిచ్చారు. ఈ హామీ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి కూడా పునరుద్ఘాటించారు.

మన అణుశక్తి విధానం పదా పరిశీలనలో ఉన్నదని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు.

మనం అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు అభివృద్ధి చేసే కార్యక్రమాలను ప్రాధాన్యత యిస్తున్నామని, ప్రస్తుతం పొంకతక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడమే ఉత్తమ విధానమని అయన అన్నారు.

మన విధానాన్ని పునఃపరిశీలించడంలో చైనా పరీక్షను మాత్రమే కాక, అణుశాస్త్ర నిరాయుధీకరణకు సంబంధించి అంతర్జాతీయ చర్చలలో జరుగుతున్న అభివృద్ధిని కూడా పరిగణనలోనికి తీసుకోవాలనారు.

పట్నాయక్‌పై పన్ను ఎగవేత ఆరోపణ

దర్యాప్తు జరుగుతున్నదని భగత్ వివరణ

న్యూఢిల్లీ, మే 11: ఒరిస్సామాజీముఖ్యమంత్రి శ్రీ బి. పట్నాయక్ వ్యాపార సంస్థల దర్యాప్తుకు సంబంధించి నేడు రాజ్యసభలో ఆర్థిక మంత్రిని ప్రశ్నించారు. ఈ సంస్థలపై వచ్చిన ఆరోపణలలో రాజడిపన్ను ఎగవేత కూడా వున్నది.

కలకత్తాలో ఒక గృహంలో రాజడిపన్ను అధికారులు, కస్టమ్స్‌అధికారులు కొన్ని వస్తువులను స్వాధీనం చేసికొన్న కేసుకు సంబంధించిన దర్యాప్తులో యింతవరకు బయటపడ్డ విషయాల దృష్ట్యా, కేసులలో యిరుక్కున్న సంస్థల లేదా వ్యక్తుల విషయంలో అవసరమైన దర్యాప్తు జరుగగలదని ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ శ్రీ బంకాబెహారీ దాస్ ప్రశ్నకు జవాబిచ్చారు.

ఈ కేసుకు సంబంధించిన గృహాలన్నిటినీ పరిశోధించారనీ, అవసరమైన సమాచారం, పుస్తకాలు దొరికాయనీ, ఇంకా గాలింపు జరపవలసిన అవసరం లేదనీ కూడా శ్రీ భగత్ చెప్పారు.

శ్రీ పట్నాయక్ పై గల రాజడిపన్ను ఎగవేత అరోపణకు సంబంధించి దర్యాప్తు ప్రశ్నకు శ్రీ భగత్ సమాధానం యిస్తూ యీ విషయాన్ని కలకత్తా రాజడిపన్ను శాఖ కమిషనర్ ఆధ్వర్యంలో ఒక రాజడిపన్ను అధికారి యీ విషయాన్ని పరిశీలిస్తున్నారన్నారు.

శాసనసభకు సాంకేతిక నిపుణుల పోటీ

ప్రధాని ఇందిర సూచన

న్యూఢిల్లీ, మే 11: శాసనసభలలోను, కార్యనిర్వహణ శాఖలలోను, సాధారణవిద్యారంగాలు కాక, సాంకేతిక, శాస్త్ర విషయాలలో ప్రత్యేక పరిజ్ఞానం కలిగినవారు, ఈ వాదు దేశానికి ఎంతైనా అవసరమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ చెప్పారు.

"వచ్చే సార్వత్రిక ఎన్నికలలో సాంకేతిక పరిజ్ఞానం కలిగినవారిని ఆధిక్యంగా పోటీకి నిలబెట్టేందుకు కృషి చేసినట్లయితే మన రాజకీయ పక్షాలకు, దేశానికి కూడా ప్రయోజనం కలుగుతుంది." అనికూడా అమె అన్నారు.

నేడక్కడ పార్లమెంటు సెంట్రల్ హాలులో భారతీయ పార్లమెంటరీ విజ్ఞానశాస్త్ర సంఘం తృతీయ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ, అమె పై విధంగా చెప్పారు.

లక్నోలో 237 మంది అరెస్ట్

శాసనసభవద్ద ఎస్. ఎస్. పి., కమ్యూనిస్టుల ప్రదర్శన

లక్నో, మే 11 : ఇక్కడి శాసన మండలి నుండి నేడు ప్రదర్శన జరపడం వల్ల సందుక్త సోషలిస్టు, కమ్యూనిస్టు కార్యకర్తలను యింత వరకు 237 మందిని అరెస్టు చేశారు.

శాసన సభలోపికి సభ్యులను వెళ్లకుండా ప్రదర్శకులు అటకాయించారు.

ప్రదర్శకులు హింసాచర్యలకు దిగి, పోలీసులను విర్లక్ష్యం చేసినందున స్వల్పంగా లాఠీఛార్జీని వినియోగించి వెళ్లవలసి వచ్చిం

న్యూయార్క్ ప్రత్తి మార్కెట్

న్యూయార్క్,	మే 11:
ప్రారంభం తర	22.40

శ్రీ నటరాజ కల్చరల్ అసోసియేషన్
కింగరాయకొండ ★ నెల్లూరు (జిల్లా)

పై సంస్థ ఆధ్వర్యమున ఆంధ్రప్రదేశ్ స్థాయిలో నాటిక—ఏకపాత్రాభినయము, లలిత సంగీత పోటీలు జూన్ నెల మొదటి వారంలో జరుపబడును. పోటీలలో గెలుపొందినవారికి ఈ క్రింద్యమగా బహుమతులు యివ్వబడును.

నాటిక ప్రథమ బహుమతి	— రజత పాత్ర	— రు. 116 విలువ
" ద్వితీయ బహుమతి	— రజత పాత్ర	— రు. 58 విలువ
ఏకపాత్రాభినయము	— రజత పాత్ర	— రు. 29 విలువ
లలిత సంగీతము	— రజత పాత్ర	

మరియు ప్రత్యేక బహుమతులు గలవు.

వివరములకు : కార్యదర్శి,
శ్రీ నటరాజ కల్చరల్ అసోసియేషన్
కింగరాయకొండ —:o:— నెల్లూరు (జిల్లా)

శోభ మూర్తీభవించే సొంపుదాయ పద్ధతి..
అరవింద్
నాణ్యమైన వస్త్రాలు మరింత వర్ణరంజితం, శోభాయమానం.
తయారుచేసే రకాలు:
సాన్స్, పాప్లిన్స్, షర్టింగులు,
స్ట్రిప్స్, డోతి, చెక్, ప్లైడ్
రోబకులు, మెర్సెడీ, లాన్, లేత్,
సూటింగ్స్, గబర్డిన ప్రింట్స్, క్రింకెలీ
లాన్స్, వాయిల్స్, పాప్లిన్స్
వేదెన్ కలర్డ్ బుట్టాన్ లేనో,
బుట్టాన్‌లలో 2X2 ప్యాన్సీ రుల్ వాయిల్స్



అరవింద్ మిల్స్ లిమిటెడ్
టిబిలైజ్డ్ మరియు టెబిలైజ్డ్ డబుల్ ట్విస్టెడ్



గంటల పంచాంగం

శ్రీ వికారినామ సం: వైశాఖ మాసం శుక్లపక్షం తిథి అష్టమి 1966 సం. మే 13 శుక్రవారం శుక్రోదయం అష్టమి: ఉ. 5.59 ; ధనిష్ఠా: ప.10.31 వర్జ్యం: సా. 6.35 మొదలు 8.23 వరకు.

1966 సం. మే 14 శనివారం శనిత్రయోదశి: ప. 8.22 ; శతభిషం: ప. 1.26 ; వర్జ్యం: రా 8.34 మొదలు 10.21 వరకు.

ఆంధ్రపత్రిక

ఉత్తరోత్తరాభివృద్ధియే యోగ్యతకు సంకేతం
ఎవరికి యుద్ధప్రియము తమ మనఃసంబంధులగు దా
నే మరులకు వని పేయకుటకే
పోయుఛము వరమ ధర్మప్రభుమలెల్లన్.
(మహాభారతము)

శ్రీ వికారినామ సం. వైశాఖ మాసం శుక్లపక్షం
శుక్రవారం

రాష్ట్రంలో అగ్ని ప్రమాదాలు

—:o:—

రాష్ట్రంలో అగ్ని ప్రమాదాలు అధికమైనాయి. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు సంభవించడం సహజమే అయినా, ఈ సారి ప్రమాదాలకు భిన్నంగా, అధికంగా ఉన్నాయి. 1964లో మే నెలలో విజయవాడలో ఇదే తేదీలలో అగ్ని ప్రమాదాలు సంభవించాయి కాని ఇవ్వటి ఈ అగ్ని ప్రమాదాలకు, అవ్వటి ఆ ప్రమాదాలకు పోలికే లేదు 1964 లో ప్రమాదాలు కృష్ణలంక, నాయుకులు, ఇతర అనధికార ప్రాంతాలకు మొదలైన కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమై జరిగాయి ఇప్పుడు అలాగే పేట మొదలైన మరి కొన్ని ప్రాంతాలుకూడా అగ్ని ప్రమాదాలకు గురిఅయినాయి. ఆ జరిగిన నష్టం దృష్ట్యా చూచినా, 1964 అగ్ని ప్రమాదాలకు, ఇప్పుడు జరిగిన ఈ ప్రమాదాలకు ఒక తేడా కనిపిస్తుంది. అప్పుడు ఇంత అగ్ని నష్టం జన నష్టం జరగలేదు.

1964 లో అగ్ని ప్రమాదాలు దాదాపుగా ఒక్క విజయవాడకు మాత్రమే పరిమితమై జరిగినట్లు చెప్పకోవచ్చు ఇప్పుడు అట్లా కాదు. ఇప్పుడు విజయవాడ, తెనాలి పట్టణాల పరిసరాల్లో ఉన్న కొన్ని మోతుబరి గ్రామాలలోకూడా ఘోర అగ్ని ప్రమాదాలు సంభవించాయి ఇక్కడ విచిత్రమేమంటే ఈ ప్రమాదాలన్నీ దాదాపు ఒకటి అర రోజుల తేడాతో జరగడం. పెనమలూరులో, కామవరపుకోట, దుగ్గిరాలలో, నందివెలుగులో, సంగంజాగర్లమూడిలో, కొత్తపల్లిలో ఈ అగ్ని ప్రమాదాలవలన కొన్ని వోట్ల జననష్టం, అన్ని వోట్ల ఆస్తినష్టం జరిగింది ఇదేవిధంగా రాయలసీమలో కూడా కొన్ని కొన్ని గ్రామాలు ఇటువంటి ప్రమాదాలకే గురిఅయినాయి

ఇంతకూ ఈ అగ్ని ప్రమాదాలన్నీ యాదృచ్ఛికాలేనా? చెప్పలేము. కాని విజయవాడ ప్రాంతంలో జరిగిన ప్రమాదాలను గురించి మాత్రం జన భావంలో ఒక అశంక ఉన్నట్లు తోస్తున్నది. ఒక రోజు అగ్ని ప్రమాదం సంఘటిల్లితే యాదృచ్ఛికం అనుకోవచ్చు కాని మరురోజుకే అంతకన్నా ఘోరంగా అదే రకం ప్రమాదం,అతివ్యాప్తిగా సంఘటిల్లేసరికి ప్రజలు భయభ్రాంతులు కావడమే గాక, సంఘవిద్రోహులు తెవర్లో ఇందుకు పిథిగా కారకులై ఉంటారని ఆశంకించడం జరుగుతున్నది ఇందుకు కొన్ని కారణాలుకూడా వారికి కనిపిస్తున్నాయి ఊరికి, ఇళ్లకు దూరంగా ఉంటే గడ్డి వాములలో అగ్ని ప్రమాదం ప్రారంభం అవుతున్నది. కొన్ని వోట్ల ఇళ్లు అంటుకొని తగులబడుతూ ఉంటగా, గాలివాటున గాక ఎగువను ఇళ్లు అంటుకొన్న సందర్భం ఉన్నట్లు ఈ సంఘటనలను గూర్చి వచ్చిన వార్తల వలన తెలుస్తున్నది. ఇంత పెద్ద ఎత్తున ప్రారంభ మైన ఈ అగ్ని కాండను గురించి అగ్నిమాపక దళంవారు అధికార్లు కూడా ఏమీ చేయలేక పోతున్నారు ప్రజలలో నిస్పృహ, భయం, ఆందోళన, దైన్యం ఇన్ని లక్షణాలు వ్యాప్తిస్తున్నాయి. ఈ భయంలో, ఈ ఆందోళనలో జనం అధికారులను "మీ వల్ల ఏమి లాభం బాబు" అని ప్రశ్నిస్తున్నారంటే. ప్రజల మనస్థితి ఏ విధంగా ఉన్నదీ అర్థం చేసుకోవచ్చు.

ఒక విధంగా చూస్తే, రాష్ట్రంలోని రాజకీయ పక్షాలకంటే ఈ అధికారులే కొంత సయం అనిపిస్తున్నది ఎందుచేతనంటే ఈ అగ్ని ప్రమాదాలు జరుగుతున్నప్పుడు వారైనా ప్రజలను ఆదుకోటానికి వచ్చారు కాని, ఆయా రాజకీయ పక్షాలకు చెందిన స్థానిక నాయకులు, ఇతర అనధికార ప్రముఖులు ఎవ్వరూ వచ్చి ప్రజలను అంతటి బాధలో ఆదుకొన్నట్లు, ఓదార్చడానికి ప్రయత్నించినట్లు కనిపించదు ఇది చాలా శోచనీయ మైన విషయం. ప్రజలు విపరీతమైన కష్టంలో పడి ఉన్నప్పుడు రాజకీయ పక్షాలకు, ఆ పక్షాల నాయకులకు ఉన్న బాధ్యతలు ఎటువంటివి? ఇప్పుడు అగ్ని ప్రమాదాల సందర్భంలో వారు ఆ బాధ్యతలను పూర్తిగా విస్మరించినట్లు తోస్తుంది. ఇది మన రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ నిర్జీవత్వతకూ, నిర్వీర్యతకూ తార్కాణంగా కనిపిస్తున్నది

ఇప్పుడు మన ముఖ్యమంత్రి రెవిన్యూ మంత్రిని, పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ సంబియార్‌ను విజయవాడకు పంపించారు. వీరు ఈ అగ్ని ప్రమాదాల విషయం పరిశీలన చేస్తారు సహాయ కార్యక్రమాలను గురించి సమీక్షలు చేస్తారు. అయితే 1964 లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ సంబియార్ కొన్ని సూచనలు చేసి ఉన్నారు. దక్షిణంలో తగినన్ని పోలీసు స్టేషన్లు లేకపోవడము, తగినంత అగ్నిమాపక పరికరం లేకపోవడం – అయిన అప్పుడు పేర్కొన్న విషయాలలో ఉన్నాయి. ఇప్పుడు విజయవాడలోనూ, విజయవాడ చుట్టుపట్లను జరిగిన అగ్ని ప్రమాదాల సంగతిని బట్టి ఆలోచిస్తే, శ్రీ సంబియార్ చేసిన సూచనలు ఇంకా సూచనల దశలోనే కాని ఆచరణ లోనికి వచ్చినట్లు కనిపించదు ఇది ఇట్లా జరగడం ఎంతమాత్రం యోగ్యమైన విషయంగా తోచదు.

ఇప్పుడు రెవిన్యూ మంత్రి శ్రీ సూరిల రామచంద్రారెడ్డి, పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ సంబియార్ ఈ అగ్ని ప్రమాదాలను గురించి, ఈ ప్రమాదాల వెనుక ఉన్న కారణాలను గురించి పరిశీలన చేస్తారు. ఆ పరిశీలన పూర్తిఅయ్యేవరకు ఈ కారణాలు ఏమో తెలియవు అయినా నిష్కారణంగా ఏ పనీ జరగదు దేశంలో సంఘ విద్రోహులు, రాజ్యాంగ ధర్మానుశాసనాన్ని కూలద్రోయాలని పెట్టుకొన్న వారు లేరనలేము రాష్ట్రం సంగతికూడా అందుకు భిన్నం కాదు. ఇటీవల బెంగాల్‌లో జరిగిన సంఘటనలు చెప్పదగిన వాటిని దృష్టిలో పెట్టుకొని చూస్తే, అరాచకశక్తులు ఎట్లా పనిచేస్తున్నదీ వ్యక్తం అవుతుంది. అందువల్ల ఇప్పుడు రెవిన్యూ మంత్రి, పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ కూడా ఇటువంటి విషయాలను దృష్టిలో పెట్టుకొని ఈ అగ్ని ప్రమాదాలను గురించిన దర్యాప్తును జరపవలసి ఉంటుంది. ఈ ప్రమాదాలకు ఎవరైనా కారకులని తేలితే వారిని సిద్ధాంతీణ్యాంగా శిక్షించవలసిన కర్తవ్యం ప్రభుత్వం మీద ఉంది.

మండిపోయిన 'మన విజయవాడ'

కొండ అంచున దావానలంలాగ, నట్టడవిలో రగలబడకార్చిచ్చులా,అమ్మో అదుగో తుండా నలుదిక్కులా ముప్పిరిగొని అగ్నిజ్వాలలు పిలయ తాండవం చేస్తూవుంటే — అందులో కొంపా గోడూ, కష్టార్జితం, పిల్లాపాపలు, కొన్ని నందికర్రాలతో పిల్లా—పసుపూ—కూడా పరలోకానికి ప్రీతి అయిపోతూ వుంటే,నట్టనడుమ పట్టణ మధ్యాన్నం రాత్రిలో ద్వితీయ మహానగరమనే, విడిసిపోటువడే విజయవాడలోని క్రీక్కిరిసిన వాడలూ,పేటలూ నిస్సహాయంగా—నాలికలు తడుపుకోడానికి కూడా నీళ్లు లేని దుస్థితిలో—"నాగరికతా ఇది నీ కెరీర్ అవునా! ఆధునికతా! నీ వే శతాబ్దంలో ఏ దశాబ్దంలో వున్నావ్ ?" అన్నట్లు, మురికి రోడ్లమీదుగా ఆత్రయం కాగల రాతిమేడల దాకా, నిప్పులు వెదజల్లుతూ — యింటు మింటు వాటలతట అలే మానేసేదాకా—పరిగెత్తారు ప్రజలు!

ఎలక్ట్రిసిటీ గంటల్లో పూలరంగా వేసుకొంటు మొండిగోడల శిథిలాలు, కుప్పలుగా మిగిలిన బూడిదప్రేతాలు—చల్లారని వాటి 'కాక'—ఉక్కపోత, నిప్పులువెగే ఛిమణిమ్మన ఎండలో, అల్లాడే ప్రజలు ఒక వెంట నిర్దాక్షిణ్యంగా చెలరేగుతూ వెంటే పట్టుకుంటి అన్నట్లు వెంటాడుతూన్న అగ్నికీలల నాలికల బారునుంచి తప్పుకొనేందుకు — పీకేసిన పాకలు, రోడ్లమీదుగు పెంపొయిన నందిరాం, మల్లోపన్నా, ఈ పూదుయుదారక దృశ్యాలు— నగిరాన్ని యిలా పీడిస్తున్న భయాందోళనలు—మిగలాయి. ఎక్కడ ఏ మూల లేక ఏ నడిమధ్య ప్రాంతంలో పొగ లేస్తుందో తెలిసి భయం ప్రజలలో పిన ఎస్తున్నది.

విజయవాడ వాస్తవ్యులు మొండిప్రాణులు. వాళ్లు ప్రకృతిని విప్పుకుని 'విధాయించి' బ్రతకగలగడంలో "ఆనిమావువి" వారసులు—కాని యీసారి నిండుప్రాణాలు నిలువునా మంటల్లో కాలిపోతూవుంటే, 1964 నాటి భయంకర వాతావరణం మళ్లీ పారి ముప్పేలల, అగాధంవుంటే భయభీతావాలతో, నిరాశా నిస్పృహలతో అశైర్యపడిపోతున్నారు!

"నీళ్లు లేవు - ఏడవడానికి కన్నీళ్లూ లేవు"

ఎండ మండిపోతూంది! కడుపు నండిపోతోంది! పూరు కాలిపోతోంది. ఆకాశం మీద నల్లని పొగల మేఘాలు దట్టంగా అలుముకొంటున్నాయి. సంక్షిప్తంగా మే 10, 11 తేదీల విజయవాడ పరిసరాల రిపోర్టు యిది! భూమ్మీద కొంపలు బూడిదగా మారుతున్నాయి! ఫలితం యిది! ఏటా ఎండలు వస్తాయి! "నిప్పులు" అని పేరు పెడితే చాలు, ఏదాపంతా, ఎండల్లో ఎండిన ఆటాకులు భగ్గుమంటాయా! "దాని ఏటా నీళ్లు లేవు. స్టైరింజన్‌లు రాలేవు! వచ్చినా ఏం చేయలేవు ?" అని, ఇదేనా సమాధానం ? ఏటా నిరాశ్రయులుగా కొంతలోలాం, జలాశయులుగా కొంతకాలం, కట్టుకున్న కొంపలు తడుపుతూ కొంతకాలం "మంటలకు తుడిచిపెట్టుకుపోయిన కొంపలు కట్టుకుంటూ మిగతాకాలం, పేద ప్రజాపోషం, ప్రకృతిని తిడుతూ, సూర్యుణ్ని శాపంపెడుతూ బ్రతుకులు యీడాదార్చిందే! దీర్ఘకాలిక ప్రతిపదికమీద ఏవైనా చర్యలు చేపడతారు ఉన్నాడా ?"

నిరాశ్రయులకు సహాయం చేయడం ఎంతటి అత్యవసరమో, అడిరోడ్లమీద ప్రజల కడుపుండ్లు వారుకోడం, ఎంత అవసరమో, అగ్నివిరోధకచర్యలు, "తగలబడుతూవుండే, అస్తిపాస్తులను చల్లార్చే ఆపకాలు ఎలా కల్పించగలరనా?" అన్న విషయం కూడా అధికారులు, అధికారేతరులు, అగ్నిబాధితులు కూడా ఆలోచించుకోవాల్సిన తక్షణకర్తవ్యం.

కారణం తెలియడం ఒక్కటేనా యీ దారుణమైన, భయంకరమైన ఆపత్తును విరుగుడు ?

మే 9 వ తేదీన 'పెదమియాలు'మండిపోయిన విజయవాడ మహానగరానికి ఏడుపెళ్లన్న దూరంగా, నిప్పులా దుంగా, పుప్పొడుల నిర్దాక్షిణ్యంగా ప్రళయాగ్ని తాండవాన్ని లోకపు జ్వాలలు ఆహుతి చేసుకుని కొన్ని నిండు ప్రాణాలను నపేసంగా 'స్వాహా' చేస్తే అందుకు కారణం అగ్నిమాపకదళాలు, అధికారులు, అవకాశాలు— అన్నీ దూరమై కాపోలు అనుకున్న ప్రజలు, ప్రజాపాతాధిపతులూ — కృష్ణలంక మొదలు ఏలూరులోద్దుదాకా, — రెండు కాలవల మధ్యనే, అన్నిటిరాలా ఆధునికమని అనుకుంటున్న నగరం మధ్యనే నజీవంగా కొన్ని దేహాలమధ్యే అం — నిండినంలు మంటలు దహించేస్తూవుంటే — వూళ్లోవున్న రెండు మూడు ఫైరింజన్‌లు ఎటూ పరిగెత్తలేక, పిల్లిక్కిమన్నాయా కూడా వెటుక్కోలేక నిస్సహాయంగా. విపలయత్నంగా, కొన్నిగంటల ఉగ్రరూపంగల, రుంరుంమాంరుతవేగ అగ్ని జ్వాలలతో పిరాడుతూవున్న దుస్థితిలో ప్రజలు ఏమనుకోవాలో కూడా తెలియకపోయారు.

ప్రమాదం ఒకచోట—ఒకసారి, ఎతే దురదృష్టం! కొంతమందిని, కొన్ని కొంపలకు—నిస్సహాయం, అసహాయ దుస్థితిలో నున్న మారుమూల ప్రాంతాలకు తగిలింది అంటే అర్థం చేసుకోవచ్చునుకాని... ఇలా పట్టపగలు — కార్చిచ్చు నగరంలోని మిద్దెలను వేడలూ కూడా ఉపిసుకుపోవడం ఘోరం! దారుణం! భయానకం! శోచనీయం!

ఈ వుళ్లో స్టైరింజన్‌లు— వాటికి నీళ్లు—వాటికి సబ్‌స్టేషన్‌లు— అక్కడ తగినంత నీళ్లుంది వుండటం ఎంత అవసరమో వేళే చెప్పనక్కరలేదు. వేలకొలది యింగ్యక బూడిదకుప్పలుగా మార్చి, పట్టణవాసులైన వేలాదిమందిని నిరాశ్రయులను చేస్తున్న యీ ప్రమాదాలకు సహాయకచర్యలన్నవి నిరోధకచర్యల విషయం ఎక్కువ లలోలించ వలసిన విషయం!

ఒక్కో అగ్నిమాపకదళ కేంద్రమా ? యీ ప్రాంతానికి! ?

నింగిన ఎర్రని మంట, నల్లని పొగ జూసిన తక్షణం, ఆరేడు ఫర్లాంగుల దూరంలోని ప్రజలు — ఆ తర్వాత గొంతులో పోసుకుంది కూడా, ఒక చుక్క మీగల్బుకోకుండా, యిళ్ల స్టైకప్పులమీద నీళ్ల దిమ్మరించి కొని, రోడ్లపీదకు పారిపోతున్న దృశ్యాలు గత రెండురోజుల్లోను అగ్నిప్రమాద ప్రాంతాలలో లెక్కకు మించినన్ని.

ఇరుకు మురికి పేటలు, ఆధునికమైన పేటలు కూడా, యీ ప్రమాదానికి ఒకే తీరుగా గురిఅయ్యి— 'సర్వశక్తుడు' దగ్నిదేవుడు, 'ప్రచండమూర్తి' సూర్యుడు— అని దండం పెట్టి పూరుకోవినే దుస్థితి ఏర్పడ్డదని ప్రజలు ప్రతిచోటా అనుకుంటున్నారు. "జైవాడినం బ్రతుకులు మనవి" అనుకుంటున్నారు ప్రజలు. పవిత్రమైన అపోహలు కూడా గురిఅవుతున్నారు.

పరిసరాలు పరశురామప్రీతి అయిపోతూ వుంటే, ఆదుకోవాల్సిన విజయవాడకు గల అగ్నినిరోధక, అగ్నిమాపక అవకాశాలు తెల్సి ?" అని సరిగ్గా ఆలోచించాల్సిన సమయం మీదనే వేళే చెప్పక్కర్లేదు.

నూటనదవారు డిగ్రీల యెండలకు మాత్రమే యిన్నిచేల కొంపలు యిలా—సజీవ దహనాలవలె— బూడిదై పోతున్నాయా ? వీటి నివారణకు పాతకాలపు (ఏ. యార్. పి.) టాంకుల్లాంటి, టాంకులు, వాటిలో నీళ్లు— ఫైర్‌యింజన్‌లు, పంపు 'కండిషన్'లో వున్నవి—తగినంత నీళ్ళుంటేనేనా అయా ప్రాంతాలలో —సబ్‌స్టేషన్‌లు దేల్చుకోడం ద్వారా సిద్ధం చేయడం వేలు! "దేశలు కాలపోయాక ఆకులు, పట్టుకోవడంకన్నా మంచి జాగ్రత్తపడటం మేలు కదూ!

ప్రజలు ఏకాభిప్రాయంతో రకరకాలుగా చెప్పుకుంటున్న ఆందోళనుల వార్తలను—అంటుకుని యింకా చల్లారని కొంపలను—అంటుకోడానికి ఆస్కారంగల ప్రాంతాలా అస్తిపాస్తులను, ప్రాణాలను—స్వీ వే వ వి శా లా ని కి జనా యింతకన్నా పనప్పుడే అయిన ఏర్పాట్లయినా చేయవట్సిన అప్పుడపరి అవసరం అధికార అధికార వర్గాలందరికీమీలా వున్నది!

పేటపేటనూ, వున్న యువజన సంఘాలు, కేవలం సంబరాలు, స్వాతంత్ర్య దినోత్సవాలు జేయడం మాత్రమే తమ కర్తవ్యం అనుకోక, తమ ప్రాంతాలు అగ్నిదేవునికి 'నైవేద్యం' గాకుండా ఎలా కాపాడుకోవాలో ఆలోచించడం కూడా అవసరం! అదనపు సిబ్బంది, అదనపు జాగ్రత్తలు యీ సమయంలో ఏటా వుండాల్సందే!

లేదా "విజయవాడా! నిన్ను భగవంతుడు బ్రోచుగాక" అంటూ వెళ్లిపోయాడు నిన్న నొక గ్రామాంతరవాసి! పోనీ అట్లైనా జరుగుగాక! !

— వీరాజీ

విజయవాడ అగ్నిబాధితులకు శాశ్వత సహాయ 'సంఘం'

విజయవాడ, మే 12: కాపు సత్ర శోకసభ సభ్యులు, ప్రజా సంఘాలకు, అన్ని రాజకీయ పార్టీలకు ప్రజా సంస్థలకు చెందిన ప్రతినిధులు జిల్లా సబ్‌జడ్జి అతిథి గృహంలో ఈ ఉదయం 10.30 గంటలకు సమావేశమై అగ్ని ప్రమాద బాధితులకు శాశ్వత సహాయ సంఘాన్ని నెలకొల్పటానికి నిశ్చయించారు. ముందు ఒక తాత్కాలిక సంఘాన్ని నెలకొల్పటానికి సమావేశకర్త శ్రీ ఎస్. సి. ఎ. ఖుద్దూస్ (పురపాలక సంఘ అధ్యక్షులు)కు అధికార మిస్తూ ఒక తీర్మానం చేశారు. ప్రధాన మంత్రి పేరుతో నెలకొల్పబడిన సహాయ సంఘం, ముఖ్యమంత్రి పేరుతో నెలకొల్పబడిన సహాయ సంఘం, రెడ్‌క్రాస్ మొదలగు సంఘ సేవా సంస్థలతోనూ కొంత నిధులను సహాయం పంపేందుకు కూడ ప్రయత్నం చేయాలని తీర్మానించారు.

శ్రీయుతులు కాట్రగడ్డ రాజగోపాలరావు, తమ్మిన పోతరాజు, పెద్దింటి విశ్వేశ్వరరావు, శ్రీ ఖుద్దూస్ శ్రీ శిష్ట్ల భరత శాస్త్రి (జన సంఘం) పచ్చి పులుసు వెంకటసుబ్బారావు (రోటరీ క్లబ్) టి. వెంకటేశ్వరరావు, (కార్మిక సంఘం), పి. ఎస్. చంద్రరావు, పురపాలక సంఘ సభ్యులు శ్రీయుతులు పి.వి.రాఘవయ్య, రామచంద్రరావు, నార్లవెంకటేశ్వరరావు పాల్గొన్నారు ఈ సభలో బిల్లా కలెక్టరు శ్రీ జయకర్ పి. జాన్‌మన్ ప్రసంగిస్తూ ఇండ్లు కాలిపోయిన ఇంటి యజమానులకు ఒక్కొక్కరికి రు. 50 లు చొప్పున వెంటనే పంపటానికి నిర్ణయించబడిందని,రెవిన్యూమంత్రితో మాట్లాడి అక్కడకున్నవారికి కూడలదేవరాలం శప్పించటానికి కృషిచేస్తామని ప్రకటించారు.10వ తారీఖు ప్రమాదం విషాలు, లెక్కలు తయారైనాయని 11 వ తారీఖు బాధిత విషాలు లెక్కలు తయారవుతున్నాయని, బహుశా ఈ రాత్రికో, రేపు ఉదయానికో తయారు కాగలవని తెలియచేశారు. ఈ నిర్వహణకోసే కమిటీ ఆధ్వర్యం కలుగా వుంటే అన్ని ప్రమాదాలనివారిని, పరిష్కరించడానికి సహాయపడుతుందని శ్రీ తమ్మిన పోతరాజు సూచించారు. వారి కిచ్చే సహాయం వెంటనే జరగాలని, ప్రభుత్వపరంగా అందచేసే సహాయంగాని ఈ కమిటీ అందచేసే సహాయంగాని నగదు రూపంలో ఇస్తే త్వరగా పని జరిగి ఎక్కువమంది తమ అవసరాలు బట్టి తగు ఏర్పాట్లు చేసుకోగలరని కూడ ఆయన సూచించారు.

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రసంగిస్తూ లాకులవద్దనైనా కనీసం మోటారుపంపుల లోతు వుండేటట్లు రియిస్తే, కొంత నీరు కాలువలలో నిలవ చేయవచ్చు అని, కాలువలు పస్తుతం ఎదిలి వేస్తే, అగ్నిమాపక ఏరాలకు నీరు సక్రమంగా కలదని సూచించారు. నిన్న సాయంత్రం ఈ ఉదయం కూడ పట్టణంలో త్రాగే నీరే దొరకలేదని పేర్కొన్నారు.

అగ్ని మాపక శకటాలు తగినన్ని లేవని నీరు కూడ లేదని పలువురు వివరించారు.

అగ్నిబాధితులను ప్రజలు ఆదుకోవాలి

తమ్మిన పోతరాజు ప్రభృతుల విజ్ఞప్తి

విజయవాడ, మే 12: ఈనెల నిర్యాణుడు శ్రీ తమ్మిన పోతరాజు, విజయవాడ పట్టణ కమ్యూనిస్టు (అతివాద) శాసనిటీ కార్యదర్శి శ్రీ గుంటి వెంకయ్యగారలు ఒక ప్రకటనలో ఇలా పేర్కొన్నారు.

ఈనెల 10, 11 తేదీలలో మనపట్టణంలో వినాయా లేనంత విస్తృతంగాను, దారుణంగాను, అగ్ని ప్రమాదాలు సంభవించాయి. ఈ రెండు రోజులలో కృష్ణలంక, భాస్కర్రావు పేట,సూర్యారావుపేట,బాప్టిస్టుపాలెం, పెద్దోడి పేట, కార్మికపురం. చుట్టుపంట మొదలైన అనేక పేటలలో అగ్ని ప్రమాదాలు సంభవించి సుమారు మూడు వేల ఇండ్లు దగ్ధమయ్యాయి. దాదాపు ఆరువేల కుటుంబాలు,పశికవేల జనాభా అమ సర్వస్వాన్ని కోల్పోయి గగ్గోలు పెడుతున్న దృశ్యాలు ప్రతివారిని బాధతో ముంచివేస్తున్నాయి.

"ముందు చెండలలో, వడగాల్పులలో ఈ ప్రజానీకం పీడకు, తిండికి నోచుకోక అపార మైన బాధలకు గురవుతున్నారు. తక్షణం ప్రభుత్వ యంత్రం కదలి విస్తృతమైన సహాయం ఏర్పాట్లు చేయాలి. ప్రభుత్వ సహాయంతోపాటు పట్టణ ప్రజానీకం కూడా ముందు కొచ్చి పార్టీ విదేదాలతో నిమిత్తం లేకుండా వెంటనే అఖిలపక్ష సహాయక కమిటీని ఏర్పరచి విరిగిన విరాళాలు సేకరించి లగ్న బాధితులకు సహాయాన్ని అందించాలి.

"పార్టీ కార్యకర్తలు, అభిమానులు తక్షణ సహాయక కార్యక్రమానికి పూనుకొని సహాయం చేసిన ధన, వస్తు సామగ్రిని అఖిలపక్ష సహాయక కమిటీకి అందించాలని, ఈ కార్యక్రమములో ప్రజలంతా సహాయం పడాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

శ్రీ మల్లెల శ్రీరామమూర్తి విజ్ఞప్తి

విజయవాడలో మొన్న, నిన్న అనేక వోట్ల వందలాది గృహములు పరశురామ ప్రీతి అయి వందున వేలాది ప్రజలు కష్టనష్టములకు లోనైనారని శ్రీ మల్లెల శ్రీరామమూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన ఇలా తెలియజేశారు: "భయకంపితులైన వందలాది ప్రజలు తమ ఇళ్లలోని సామానులను వీధుల లోను, కాల్వగట్ల పీద వేసుకొని ఏ కదలికలో ఏమి జరుగునోయని భయకంపితులై వున్నారు. లోగడ 1964 జూన్‌లో జరిగిన పరిస్థితులే ఈనాడు కూడా పట్టణంలో కనబడుతున్నవని ప్రజలు భావిస్తున్నారు. జిల్లా కలెక్టరు,పోలీసు సూపరింటెండెంట్ మొదలైన ఉద్యోగులు ఈ దారుణ పరిస్థితిని తక్షణం ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి, పట్టణంలో పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసి ప్రజలలో ఏర్పడిన భీతాహములు తొలగించాలి. అగ్ని బాధితులకు ప్రభుత్వం వెంటనే సహాయం చేయాలి." అన్నారు.

కటంలేదని వివరించారు.

శ్రీ రామచంద్రరావు ప్రసంగిస్తూ పనవాట అంకోలో వాటరు పెలువ్వ లేదని నేడుగా 5 ఎం. జి. డి స్టేంటుండి మొయిన్ కనెక్షన్ ఇస్తే ఇటువంటి ప్రమాదాలు వచ్చి వస్తుడు నీరు తెచ్చుకోటానికి వీలవుతుందని సూచించారు.

అగ్ని మాపక శకటాలు తగినన్ని లేవని నీరు కూడ లేదని పలువురు వివరించారు.

లేఖలు

తైచుంగ్ నేటివ-1

మే నెల 8 వ తేదీ అదివారం, ఆంధ్ర పత్రిక అనుబంధంలో ఆంధ్ర పత్రిక ప్రత్యేక ప్రతినిధి తైచుంగ్ నేటివ్—1 పనితీరు మీద వ్రాసిన వ్యాసము ఒక విధముగా నంతో షము కలిగించింది. కారణం ఒకప్పుడు పత్రికా ప్రతినిధులు రాజకీయ విషయాలలోనూ, రాజకీయ వాదాలలోనూ తప్ప ఇంకేమీ సాంకేతిక విషయాలలో జోక్యం కలుగజేసుకొనే వారుకారు. అటువంటిది ఇప్పుడు వారిలో ఒక మార్పు సాంకేతిక విషయాలను గ్రహించి వైద్య సాంకేతిక సమస్యలను ధారావాహికగా చర్చించడానికి ముందుకు వచ్చినందుకు నా హృదయపూర్వక వందనములు. పత్రికలు కూడా ఈ సాంకేతిక విషయాలకు తమ పత్రికల్లో తగిన తావు ఇస్తూ ఈ సమస్యలను తైతాంగము ముందుకు తీసుకు వచ్చు మన్నంధులకు చాల ధన్యవాదములు. వాదవివాదములలో అసలు సంగతి తైటపడుతుంది. నిజా నిజాలు ప్రజలకు తెలుస్తాయి. తుదినిర్ణయం చేసే హక్కు ప్రజలది.

మొన్న ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి చినాన్—2, తైచుంగ్ నేటివ్—1ల ఫలితాలు సాంద్ర వ్యవసాయ పద్ధతులవారు, పాత్ర మెంటు సభ్యులు ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లా పర్యటించినపుడు అంచనా వేశారు. దీనిని బట్టి వారి భావము స్పష్టముగా తెలియు చున్నది. అదే ఇప్పుడు ఆంధ్రపత్రిక ప్రతినిధి కూడా తెలియజేశారు. ఈ ఫలితాల పుట్టు పూర్వోత్తరాలు ఏమిటి ? ఇవి మార్కెటు పరిశోధనా కేంద్రమున గత సంవత్సరములో సంగ్రహించినవి. ఇవి ఇప్పుడు ఆర సెంటు లేక పావు సెంటు అదనా ఇరవై రెండు లేక పదకొండు చదరపు గజములో (గహించిన ఫలితములు. తైచుంగ్ ఈ దాకవలోనే అనేక వోట్ల ఎకరము, అర ఎకరము పొట్టిన పూడ్చినారు. ఎక్కడ కూడా ఈ చినాన్—2 వంగడము తైచుంగ్ నేటివ్—1 వంగడమును ఫలసాయములో అతిక్రమించలేదు. పాలకోదేరు, ఆరంట గ్రామములో దాదాపు పాతిక బస్తాలకంటే మించలేదు. అదేవోట్ల తైచుంగ్ నేటివ్—1 వందలాది ఎకరములలో నలభై బస్తాలు కూడ దాటిపోయినది. ఈ ఫలితములు కూడా ప్రకటించిన మొదల చాల బాగుండెదిది. అతిగాక ఏదో ఇరవై లేక పది చదరపు గజములలో వచ్చిన ఫలితాలకు ప్రాముఖ్యము యిచ్చి వేళ కొలది ఎకరములలో తన విశిష్టత నేర్పరచుకొన్న వంగడమును క్రిందికి లాగుట భావ్యముగాదు.

మరి యొక ముఖ్యమైన సంగతి. ఈ విధముగా చిన్న చిన్న ప్రయోగములలో ఫలితాలను విశద పర్యవసన్నపుడు ఒక గరిష్ట లేద పరిమాణము ఉండుందని విన్నాము. ఆ గరిష్ట లేద పరిమాణము ఈవంగడముల మధ్యవున్నదో లేదో తెలియజేయలేదు అంటే ఒక వంగడము మరియొకవంగడముకంటేచందో,యాభై యాభై పాయలు చొక్కువ అయిన ఆ గరిష్ట లేదపరిమాణము నియమము ప్రకారము లేని యెడల అవుడు ఒక వంగడము మరి యొక వంగడముకంటే ఉత్కృష్టమైనదనని, చెప్పుటకు వీలులేదని శాస్త్రజ్ఞుల అభిప్రాయము. దీనినే గణనీయమైన వ్యత్యాసం అంటారు. అది లేనిచో ఆ ప్రయోగమే ప్రయోజన రహితము. ఈ సంగతి ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి దృష్టికి తీసుకొనిరాకపోయి వుండవచ్చును. మరి యొక ముఖ్య విషయమును కూడా ఆంధ్ర పత్రిక ప్రత్యేక ప్రతినిధి గుర్తించి నట్లు కనబడదు. తైచుంగ్ నేటివ్—1 పరిటుకులు లేకుండా నెరపరుగాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంతానానికి శిష్య సంతతి లభిస్తాయి. స్వాతి నక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండదు.

వృషభం

కొన్ని వ్యవహారాల్లో ఇదివరకు మీ యెడల శుభభావంగా ఉన్నవారు కూడా, ఇప్పుడు మీ అభిప్రాయాలను గౌరవిస్తారు. ప్రయాణాలు శ్రమపీడ ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో మీ ఆలోచనలకు అనుకూల సంఘటనలు జరుగుతాయి. కృత్తికా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మిథునం

ఇదివరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మీరు కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఆర్ద్ర నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కర్కాటకం

వృత్తి వ్యాపారాల్లో ఆకస్మికంగా చికాకులు ఏర్పడుతాయి. ఉద్యోగంలో నిస్పృహకురాని కార్యభారాన్ని వహించవలసి వస్తుంది. సిబ్బందితో కూడిన వ్యవహారాల్లో నిస్సంగం తగదు. అశ్లేష నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం. ఇదివరకు కొన్ని వ్యవహారాల చిక్కుల్లో ఉండి పోయిన డబ్బు ఇప్పుడు చేతికి రాగల సూచనలు ఉన్నాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణాల్లో మీ తాలూకు వస్తువులు పోయేవుం

శ్రీకాకుళ కథ

నవీనాంధ్ర వైభవాన్ని చాటి చెప్పి ఆంధ్ర ప్రజలను ఉత్తేజ పరచడానికి ఉపకరించే చారిత్రక గాథను "శ్రీకాకుళ ఆంధ్ర మహావిష్ణు కథ"గా శంభుఫిలింస్ వారు రూపొందించారు.

ప్రథమ ఆంధ్ర మహా సామ్రాజ్య స్థాపన గురించి పలురకాల కథలు ప్రచారంలో ఉన్నాయి. వాటి సారాంశాన్ని గ్రహించి, సహేతుకంగా కనిపించే విధంగా చిత్రకథకు అన్వయించుకోవాలనే ప్రయత్నం జరిగింది.

రెండు వేల సంవత్సరాల క్రితం ఆంధ్ర దేశం చిన్నా భిన్నమై, పరిపాలకులు తలో దారిగా ఉండటాన్ని అవకాశంగా తీసుకొని నిశంభుడనే నాగరాజు సామ్రాజ్య కాంక్షతో విజృంభించాడు. నిశంభుని ఆటవిక జాలు తెలుగు దేశాన్ని కొల్లగొడుతూ అన్యాయాలు జరుపుతుంటాయి.

"ఆంధ్రులు సాటిమానవుని అధికారం సహించలేరు" (నేడు కానవస్తున్న ఆలక్షణం చారిత్రక వాస్తవమేమో) అనే విషయం గ్రహించిన శ్రీకాకుళ ప్రభువైన సుచంద్రుడు తన రాజ్యాన్ని దేవునికి సమర్పించి, ఆంధ్ర విష్ణువే తెలుగు వారందరికి నాయకుడని ప్రకటించాడు. సుచంద్రుని కొడుకు వల్లభదేవుడు తండ్రి సంకల్పానికి అనుగుణంగా తెలుగు రాజులను సమీకరించాడు.

జాపోటంగా యుద్ధానికి దిగితే ప్రజలు నానా బాధలు పాలుగావలసి వస్తుందని యుక్తితోనే నిశంభుని జయించాలని సంకల్పించి వల్లభ దేవుడు తన ముఖ్యానుచరులతో బయలుదేరాడు.

నిశంభుని పేరిట మంత్రి మహేంద్రజిత్తు అత్యాచారాలన్నిటికి మూలకారకుడు. శత్రు రాజ్యంలో ప్రచ్ఛన్నంగా సంచరిస్తున్న వల్లభ దేవుడు నిశంభుని వృత్తికను సుజాతను కలుసుకొంటాడు. వారిరువురు పరస్పరం ప్రేమించుకొంటారు.

సుజాతను తన సోదరుడికి ఇచ్చి పెళ్లి చేయించి రాజ్యం చేజిక్కించుకోవాలని మహేంద్రజిత్తు యత్నించి విఫలుడవుతాడు.

వల్లభదేవుడు, నిశంభుడు తారసిల్లుతారు. వల్లభదేవుని పరాక్రమానికి నిశంభుడు ముగ్ధుడవుతాడు. తన గుట్టు బయట పడే స్థితి వచ్చేసరికి మహేంద్రజిత్తు రాజునే బంధించి, సుజాతను తానే పెళ్లిచేసుకోవాలని యత్నిస్తాడు. వల్లభదేవుడు మిత్రుల సహాయంతో మంత్రి కుట్రను భగ్నం చేసి నిశంభుని కాపాడుతాడు. నిశంభునిలో పరివర్తన కలిగి, సైరభావం తొలగి సుజాత వల్లభదేవుల వివాహం జరిపిస్తాడు.

బలమైన చారిత్రక కథ లభించినప్పటికీ చిత్రానికి అన్వయించటంలో జాగరూకతగా రూపొందించినప్పటికీ, జనాకర్షకంగానే ఉన్నదని చెప్పాలి.

వల్లభదేవుడుగా ఎన్. టి. రామారావు, నిశంభుడుగా రంగారావు, మహేంద్రజిత్తుగా శివగుర్తి, సుజాతగా జమున, రేంగి, గిరిజ, విజయలక్ష్మి, ఛాయాదేవి మొదలైన ప్రముఖ నటీనటులు ప్రధాన పాత్రలను నిర్వహించటంతో ఆ విషయంలో చిత్రానికి లోటు కలుగలేదు.

సంగీతం ఇంపుగానే ఉన్నది. సాహిత్యం విషయంలో మరికొంత శ్రద్ధ వహించి ఉంటే చిత్రం ఉత్తేజకరంగా రూపొందిఉండేది. చిత్రానికి ప్రత్యేకాకర్షణగా వరూధిని ప్రవరాఖ్యుల నృత్య నాటిక ఉద్దేశించారు. మనుచరిత్రలోని పద్యాలే వాడి ఉంటే బాగుండేది.

మొత్తం మీద చిత్రం వినోదాత్మకంగానే ఉన్నది.

శంభు ఫిలిం వారు "శ్రీకాకుళ ఆంధ్ర మహావిష్ణు కథ" విజయ పిక్చర్స్ ద్వారా విడుదలైనది. విజయవాడలో దుర్గా కళా మందిరంలో ప్రదర్శిస్తున్నారు.

—శర్మ

—o:o—

పొట్టి ప్లీడరు

నిజజీవిత వ్యాపారంలో కనిపించి కనిపించని సత్యాలకు, మనసు అనేకానేక ఆవేదనలకు ఆవేశాలకు లోనైనప్పుడు కలిగే ఆశలకూ ఆలోచనలకూ, సినీజీవితంలో రూపకల్పన జరిగితే, ప్రేక్షకుడికి రసానుభూతి కలుగుతుంది. రేఖా అండ్ మురళి ఆర్ట్స్ వారి 'పొట్టి ప్లీడరు' సినిమా ఈ రసానుభూతి కలిగించటంలో చాలావరకు విజయవంతమైనదనే అనిపిస్తుంది.

'పొట్టి ప్లీడరు' జీవితం అనే రైలును నడుపుటానికి వలసిన 'ధనం' అనే ఇంధనం లేనివాడు. ఆశైన అమాయకుడు. అతనికి శాంత (గీతాంజలి) అనే మరదలు ఉన్నది. ఆ మరదలు తండ్రికి (రమణారెడ్డి) కాసు వూజు విషయం మరోయాసలేదు. స్వశక్తిలో కాకపోయినా, అదృష్టం కలిసి వచ్చి మేనల్లుడు లాయరు అయితే, అతని కాళ్ళు పట్టుకోనటానికి ఆ మామ సిద్ధపడ్డాడు.

కాని అప్పటికే వేరుమించిపోయింది. శాంత తమ యింట్లో అడ్డెకుంటున్న రామారావు (శోభన్‌బాబు)కు మనసు యిచ్చేసింది.

తనకి అప్పనంగా వచ్చిన లక్షలు, మరదలు, యిచ్చి ఆమె పెళ్లి జరగవలసినచోట జరిపించిలి 'నీయింట పనిపాప పకుకలాడినప్పుడు, తన వెధిరికాను ఒక్కసారి గుర్తుచేసుకోను' పొట్టి ప్లీడరు తన దారిని తాను వచ్చేశాడు.

అంతేకాదు, తన ప్రాణానికి ప్రాణమనుకునిన్న మరదలికి రాబోని కష్టం (ఆమె భర్త దొంగహత్యాపియోగం) వచ్చినప్పుడు, పొట్టి ప్లీడరు తన యావన్మత్తినీ వినియోగించి ఆమె నొటి కుంకుమను నిలబెట్టాడు. 'జన్మత్వు మరెవర్నీ చేసుకోనని' ఛాలెంజి చేసిన అమ్మాయి (వాణిశ్రీ)ని పెళ్లిచేసుకున్నాడు.

'పొట్టి ప్లీడరు' సాత్రలోని వివిధ హాస్య రసాలకు రచయిత శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ, నటుడు పద్మనాభం చేసిన రూపకల్పన ప్రశంసనీయంగా ఉంది. శ్రీ శ్రీ మాత్రమే రాయగలవనిపించే లాలిపాటకు, సుశీల, కోరస్ పాటి, తెరమీద గీతాంజలి చేసిన అనువాదం చిరస్మరణీయంగా ఉంది.

వాణిశ్రీ అందంగా అల్లరి చేసింది.

ఈ సినిమాకు దర్శకత్వం కె. హేమాంబర ధరరావు. వాణిఫిల్మ్స్ వారు ఈనెల అయిదున విడుదల చేశారు.

—శివ.

"ఆంధ్ర మహావిష్ణువు" చిత్రంలో జమున రంగారావు ఛాయాదేవి

లవీ - ఇవీ - లన్నీ

లండన్‌లో భారతీయ చలన చిత్రోత్సవం

జూలైలో ఆఖరివారంలో లండన్‌లో నిర్వహించనున్న భారతీయ చలనచిత్రోత్సవాల సందర్భంగా ఏడు కొత్త భారతీయ చిత్రాలను ప్రదర్శిస్తారు.

ఈ ఏడు చిత్రాలను ఎన్నిక చేయడానికి, వాటి పంపిణీదార్లతో తగుఏర్పాట్లు చేసుకొనడానికి బ్రిటన్‌లోని భారతీయ చిత్రాల పంపిణీదారుడు శ్రీ డి. సావనీ ఈ నెలాఖరుకు భారతదేశం వస్తున్నారు.

లండన్ స్కాలా థియేటర్‌లో జరిగే ఈ చలనచిత్రోత్సవంలో పాల్గొనవలసిందిగా భారతీయ నటీనటులను, దర్శకులను, నిర్మాతలను శ్రీ సావనీ ఆహ్వానిస్తారు.

తాను ఎన్నిక చేసిన ఏడు చిత్రాలను, తన ఆధ్వర్యంలోవున్న సినిమా థియేటర్లలో ఆయన ప్రదర్శిస్తారు.

విభిన్న దృక్పథాలతో చిత్రీకరించబడిన ఉత్తమ భారతీయ చిత్రాల గురించి బ్రిటన్ వారికు తెలియజేయడానికి పై ఉత్సవం ఉద్దేశించబడింది. శ్రీ సావనీ ఎన్నికచేసే చిత్రాలలో ఒక బెంగాలీచిత్రం, ఒక పంజాబీచిత్రం కూడా వుంటాయి.

బ్రిటన్‌లో భారతీయ చిత్రాలనుముఖ్యంగా ఆదివారంనాడు ప్రదర్శిస్తారు. భారతదేశం నుండి వచ్చిన ప్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులందరూ ఈ చిత్రాలను చూస్తుంటారు. వలసవచ్చేవారి సంఖ్య పెరిగడంలో భారతీయులకు గిరాకీ కూడా పెరిగింది.

ఇటీవల స్కాలా థియేటర్‌లో 'లీడర్' విడుదల అయింది. వచ్చే మూడు మాసాలలోను హిమాంయేకీ గాజ్మెయిన్, గుడ్డూం ఏప్రిల్‌పూల్, సాజ అవుర్ లవాజ, పూల్ అవుర్ పత్తార్, హాంగ్‌కాంగ్, దాదీమా, నీలా లాష్, కాశ్మీర్‌కీ కలీ, ప్యార్ కా మౌసమ్, దివానా, సన్ ఆఫ్ ఇండియా, ఎన్ ఇన్ టోక్యో, జహనారా చిత్రాలను లండన్ ప్రాంతాలలో ప్రదర్శించనున్నారు.

రాష్ట్రంలో సంచార రంగస్థలం ఏర్పాటుకు సన్నాహాలు

రూ. 50 వేల వ్యయంతో సంచార రంగస్థలం ఏర్పాట్లు ఏవి జరిపించాలని ఈ నెల 6,7 తేదీలలో విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ సర్వసభ్యసమావేశంలో నిర్ణయించారు. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే సొమ్ము మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ నృత్యోత్సవాల సందర్భంగా ఇక్కడ జరిగిన అకాడమీ సమావేశానికు అకాడమీఅధ్యక్షుడు శ్రీ పసల సూర్యనారాయణ రావు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ నృత్యోత్సవాలు ఇక్కడ వాలుగురోజులపాటు జరిగాయి. అకాడమీ వార పత్రిక "నాట్యాలు" ఆరవ వార్షికోత్సవాల ప్రచురణకు అకాడమీ అధ్యక్షుని హైదరాబాద్‌లో ముద్రణాలయం ఏర్పాటు చేస్తారు. ఇందుకుగాను సర్వసభ్య సంఘం 16 వేల రూపాయలు కేటాయించింది.

అకాడమీ సమావేశాలకు హాజరయ్యే కళాకారులు, రచయితల సౌకర్యార్థం హైదరాబాద్‌లో అతిథి గృహం నిర్మించడానికి నిర్ణయించారు. "సంగీత సంప్రదాయప్రవర్తిని" అనే గ్రంథం ప్రచురణకు రూ. 5 వేలు మంజూరు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇందుకు రూ. 5 వేలు ఇచ్చింది.

విజయ భగవత గురుకులం, ఒంగోలులో తరంగగురుకులం నెలకొల్పడానికి సంకల్పించారు. అనుబంధ సంస్థలకు సహాయం చేసే నిమిత్తం బడ్జెట్‌లో రూ. 20 వేలు కేటాయించారు.

నృత్య, సంగీత నాటక వార్షికోత్సవాలకు బడ్జెట్‌లో రూ. 20 వేలు కేటాయించారు. పరిశోధన కార్యక్రమాలకు రూ. 5 వేలు, ఉపకార వేతనాల కింద రూ. 2 వేలు నిర్వహణ సంఘం మంజూరు చేసింది. అకాడమీ నిర్వహించిన నాటక రచన పోటీలలో ఈ కింది వారికి బహుమతులు మంజూరు చేశారు. 1. పోట్టిరచయిత శ్రీ దేవుళ్ల సత్యనారాయణ (చిలకపురం) ప్రథమ బహుమతి రూ. 3 వేలు, ద్వితీయ బహుమతి రూ. 2 వేలు ఈ కింది పరిస్థితిని సమాధానం లు వ్రాశారు. 'మంత్రి తిమ్మరుసు' రచయిత శ్రీ కంతికొండ సత్యనారాయణశాస్త్రి, (బందరు), 'త్యాగమయి' రచయిత శ్రీ సంధ్యాల శ్రీనివాసులు (ప్రొద్దుటూరు).

రాష్ట్రంలోని సంగీత, నృత్య నాటకాలు కళాశాల పరిపాలనను, సాంకేతిక విద్యాశాఖనుంచి, సాంస్కృతిక వ్యవహారాల శాఖకు బదిలీ చేయాలనేందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

అకాడమీ సభ్యులకోసం హైదరాబాద్ అతిథి గృహం నిర్మాణానికి నిధులు కేటాయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. సద్భారావు, సంయుక్త కార్యదర్శి శ్రీ కె. వి. సుబ్బారావు ప్రభృతులు పాల్గొన్నారు.

అకాడమీ ప్రధాన కార్యస్థానం వెలుపల సర్వసభ్యసమావేశంజరగడం ఇదే ప్రథమం. అకాడమీ కార్యకలాపాలు ప్రజలకు తెలియేందుకుగాను, అకాడమీ సమావేశాలు వివిధ ప్రాంతాలలో జరగాలనే సభ్యుల చిరకాల వాంఛ మనుసరించి ఇక్కడ సమావేశాలు జరిగాయి.

(స్వ. వి.)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ యూనియన్‌కి రిజిస్టర్ - హైదరాబాద్-1

కావలయును

ఈ క్రింది ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

(1) మహిళా విద్యావతి : జీతంస్కేలు రు. 325—20—700. (అన్ని అలవెన్సులు చేర్చి) టి. ఎ. విడిపోయింది. (2) 4 ఎడ్యుకేషనల్ ఇన్‌స్ట్రక్టర్లు—మహిళలు—జీతంస్కేలు : రు. 150—10—200. (అన్ని అలవెన్సులు చేర్చి) టి. ఎ. విడిపోయింది.

పి యూనివర్సిటీలందు గాని పట్టభద్రులైన మహిళలే క్రమముగా 40, 35 సంవత్సరముల వయసుకు లోపుగలవారు మాత్రమే దరఖాస్తు చేయవలెను.

సమాజము, సహకార జ్ఞాన లేక సమాజ పనిపనులు, సాంఘిక కార్యకలాపములలో అనుభవముగలవారికి ప్రాముఖ్యత నివ్వబడును. తెలుగు పరిజ్ఞానము అవసరము. అర్హతలు, అనుభవము, వయసు వగైరా వివరములతో సర్టిఫికేట్లు, యోగ్యతా పత్రముల నకలు కాపీలను జతపర్చిన దరఖాస్తులు ఈ క్రింది పంతకముదారునికి 25—5—66 నకు మించకుండ చేరవలెను.

ఎన్నికైన అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్‌లో ఎచ్చటైనను పనిచేయుటకును మరియు అవసరమైతే శిక్షణ పొందుటకు సంసిద్ధులై యుండవలెను.

పిలువబడినపుడు స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూకు హాజరుకావలయును.

జి. చంద్రశేఖరం,
తే. 9—5—66. ప్రెసిడెంట్.

టంగుటూరు పంచాయితీ
(ఒంగోలు తాలూకా, గుంటూరు జిల్లా.)
టెండరు నోటీసు

టంగుటూరు పంచాయితీకి ఈ దిగువ సుదహరించిన పనులకుగాను పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే సీలు వేసిన టెండర్లు 19—5—66 తేదీ గురువారం మధ్యాహ్నం 4 గంటలవరకు, పంచాయితీ ఆఫీసులో తీసికొనబడును. అదేరోజు 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. ప్రతి టెండరుతో టెండరు డిపాజిట్టు చెల్లించిన రసీదు జతపరచవలెను. వివరములు ఆఫీసు పనివేళలు అన్నివేళలలో తెలిసికొనవచ్చును.

పని వివరము

1. వాణీపురం రోడ్డుకు గ్రావెల్ రోడ్డు వేయుట.
ఎస్టిమేటు మొత్తం : రూ. 1,130/—
టెండరు డిపాజిట్టు : రూ. 60/—
2. మార్టిగుట్లలో భావిపిట్టుట.
ఎస్టిమేటు మొత్తం : రూ. 2,150/—
టెండరు డిపాజిట్టు : రూ. 110/—

(సం) ఎం. డి. బషీర్ అహమద్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఉద్యోగపు చివరి రోజుదాకా పొదుపు చేసాడు... నేడు ఎంతో సుఖంగా ఆనందంగా వున్నాడు

మీరు పొదుపు చేసి దాచుకొనుటకు కరెంట్, సేవింగ్స్, మరియు ఫిక్సెడ్ డిపాజిట్ సౌకర్యాలున్నాయి.

యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్
హెడ్ ఆఫీస్

ఈ నెల 9 వ తేదీన బందరు నోబుల్ కళాశాల పురస్కరించుకు నివిత్తం సమీప ప్రదర్శిన శిక్షణలకు పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు బృందంవారికి బహుమతులు అనంతరం, ఎం. బి. నిర్మల్, బింధు సాధువరావు స్వాగతం చెప్పిన ఈ చిత్రంలో కృష్ణకుమారి, శారద, చంద్రకళ, గిరిజ, రాజశ్రీ, అంజలి, సూర్యకాంతం, పద్మశ్రీ నాగయ్య, ఎస్. వి. రంగారావు, గుమ్మడి, జగ్గయ్య, చలం, భూపాలరావు వెంకటేశ్వరరావు, చదలవాడ, రమణారెడ్డి, చంద్రశేఖరరావు (పద్మనాభ ఫిలిమ్స్), డి. వెంకటసుబ్బారావు (అన్నపూర్ణ) ఎడమవైపు తిరిగి చూడగలరు.

చలనచిత్రపరిశ్రమకు ఆంధ్రప్రభుత్వ ప్రోత్సాహం

ప్రముఖ నిర్మాత విజయానంద్ ప్రశంస

ఇక్కడి, హిందీ భాషలలో నిర్మించబడిన "గైడ్" చిత్రం నిర్మాత విజయానంద్‌కు ఈమధ్య హైదరాబాద్‌లో సన్మానం జరిగింది.

శ్రీ బాలాజీ పిక్చర్స్‌వారు ఈ సన్మానసభను ఏర్పాటు చేశారు. శ్రీ విజయానంద్ సూచిస్తూ, చలనచిత్ర పరిశ్రమను ప్రోత్సహించడంకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెక్కు చర్యలను తీసుకుంటున్నందుకు తన కృతజ్ఞతను తెలిపారు. పరిశ్రమకు ప్రోత్సాహం లేక బొంబాయిలో సినిమా స్టుడియోలు మూతపడుతున్నాయని, ప్రోత్సాహం లభిస్తున్న కారణంగా హైదరాబాద్‌లో ఒకదాని తర్వాత ఒకటి స్టుడియోలు నెలకొంటున్నాయని ఆయన అన్నారు.

చలనచిత్రాల నిర్మాణంలో భారతదేశం, ప్రపంచంలో మరే యితర దేశానికి తీసిపోలేదని ఆయన చెప్పారు. అయితే అర్థికంగా నష్టం సంభవించగలదన్న భయంతో నిర్మాతలు "పంచి" చిత్రాలను తీయడానికి వెనుకాడుతున్నారన్నారు.

గైడ్ చిత్రీకరణలో తాము ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం సహాయం చేసిందని ఆయన అన్నారు.

అంతకుముందు రాష్ట్ర అర్థికశాఖ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ, ప్రజలను ఎదుర్కొంటున్న సమస్యలను అధారంగా తీసుకొని వాస్తవికమైన తీరులో చిత్రాలను నిర్మించాలని చెప్పారు.

'గైడ్' చిత్రంలో అనేకవిధాలుగా మాతృసన్నివేశాన్ని ప్రదర్శించినందుకు ఆయన నిర్మాతను అభినందించారు. శ్రీ విజయానంద్‌ను శ్రీ అయ్యంగార్ సభికులకు పరిచయం చేశారు. శ్రీ ఎస్. ఎస్. శాస్త్రి వందన సమర్పణ చేశారు.

నిర్మాతగామారిన సుప్రియాచౌధురి

ప్రముఖ బెంగాలీనటి సుప్రియాచౌధురి ఇప్పుడు సొంతంగా రెండు చిత్రాలను నిర్మిస్తున్నది. బసంతి, బాలకర్‌మోన్ అనే ఈ చిత్రాలకు ఉత్తమకుమార్ దర్శకత్వం వహిస్తారు.

ఈ రెండు చిత్రాలలోను కూడా ప్రధాన భూమికలను సుప్రియాచౌధురి, ఉత్తమకుమార్‌లు నిర్వహిస్తారు. సంగీతాన్ని హేమంత ముఖర్జీ సమకూరుస్తారు.

సమాజానికి ప్రోత్సాహక నాటకసంస్థల సేవ

నిర్మాత కృష్ణమూర్తి వివరణ

వృత్తిరీత్యా నాటకాలను ప్రదర్శించే సంస్థలకంటే, అవుత్సాహక సంస్థలే కొంత సాంఘిక హిత వృత్తాలను నాటకాలుగా ప్రదర్శించి సమాజానికి సేవచేస్తాయని చలనచిత్ర నిర్మాత జి. కృష్ణమూర్తి ఈ మధ్య హైదరాబాద్‌లో అన్నారు.

రవీంద్ర భారతిలో పద్మశ్రీ కళాసమితి వారి త్రైమాస నాటక ప్రదర్శనోత్సవానికి శ్రీ కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

శ్రీ హరనాథ్ కార్యదర్శి నివేదికను సమర్పించారు. 'శరద' అనే నాటిక ప్రదర్శనం జరిగింది.

విజయశంఖంలో—రాజశ్రీ

పాత్రధారులు

లలిత సంగీతం పట్ల విముఖత

ప్రయాణీకుల ఆసక్తి

విమానాలలో ప్రయాణం చేసే సమయంలో భారతీయ లలిత సంగీతాన్ని వినడం పట్ల భారతీయ ప్రయాణీకులు ఎక్కువ ఆసక్తిని చూపిస్తున్నారు.

విమాన ప్రయాణీకుల అభిరుచులపై గురించి జరిపిన పరిశీలనవల్ల ఈ విషయం వెల్లడైనది.

విమాన ప్రయాణీకులలో మాటికి 32 మంది భారతీయ లలిత సంగీతం పట్ల 30 మంది పాశ్చాత్య లలిత సంగీతం పట్ల ఎక్కువ చూపిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో అన్ని షాపులలోను దొరుకుతుంది
గోపాల్ పళ్లపొడి
GOPAL TOOTH POWDER
INDIA
BURMA
MALAYA



ఒకే ఒక
సారిడన్
'రోష్'
నొప్పిని పోగొట్టును, నీదదేర్చును, నవోత్సాహమును కలిగించును
నొప్పికి ఉపశమనకారిగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సారిడన్ నొప్పులనుండి త్వరితముగా, నిరపాయముగా, నిశ్చయముగా ఉపశమనం కలిగిస్తుంది. తలనొప్పి, పంటినొప్పి, ఒళ్ళునొప్పులు, సాధారణ అస్వస్థతలు మొదలైనవాటి నివారణకు ఎల్లప్పుడూ సారిడన్ వాడండి. పెద్దవారికి ఒక బిళ్ళ; పిల్లలకు ½ నుండి ¼ బిళ్ళవరకూ వెయ్యవచ్చును.
ఒకే ఒక సారిడన్ బిళ్ళ చాలును
'రోష్' తయారు
ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

నూతన నటీమణులు

"మా రాబోవు ఉత్సుల సాంఘిక చిత్రాలలో సుప్రసిద్ధ హీరోతో నటించుటకుగాను నూతన నటీమణుల కావలెను. మీ వివరంతో పాటు ఫోటో ఒకటి జతపరుచుచూ వ్రాయండి.
Post Box No. 118, Madras-1.

సెంట్రల్ రైల్వే - నోటీసు

వేసవి నెలలలో నడిపే స్పెషల్ రైళ్ళను నడుపుట

న్యూఢిల్లీనుండి మద్రాసుకు 21 వ తేదీ బయలుదేరుచున్న, స్పెషల్ రైలు యిప్పుడు 22 మే 1966 తేదీన బయలుదేరును. ఇందువలన ఇతర రైళ్ళ రాకపోకల వేళలకు యెట్టి మార్పులు వుండవు. తిరుగు రైలు మద్రాసునుండి మే నెల 17 మరియు 18 తేదీలో 23—00 గంటలకు బయలుదేరి మూడవ నాడు 2—10 గంటలకు న్యూఢిల్లీ చేరుకొనును.

అణుశక్తి ఉత్పత్తికి ఇతోధిక కృషి

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటన

న్యూఢిల్లీ, మే 12 :

అణుశక్తి రంగంలో శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధిపరచడానికి ప్రభుత్వం తన కృషిని ఇతోధికం చేయగలదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం సమావేశంలో ప్రకటించారు

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించడమే ఈ కృషి లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను చైనా కొనసాగించడం దృష్ట్యా దేశ భద్రతకు ఏర్పడిన ముప్పును గురించి సమావేశంలో సుదీర్ఘమైన చర్చ జరిగింది.

దేశ భద్రత ప్రయోజనాల దృష్ట్యా అవసరమైనప్పుడు స్వల్ప వ్యవధిలో ఆయుధాలను ఉత్పత్తి చేయడానికి తగినంతగా సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకోవాలని చర్చలో పాల్గొన్న 11 మంది సభ్యులు విజ్ఞప్తి చేశారు.

భారత్‌వంటి దేశం తనను తాను రక్షించుకొనడానికి ఇతరులపై ఆధారపడే సమస్యే లేదని సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయంతో ప్రధాన మంత్రి ఏకీభవించారని పార్టీ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. "మన రక్షణ స్వామతను మనమే సంపాదించుకొనాలి. మనలను ఎవరో రక్షించగలరనే భావంతో వుండకూడదు" అని ప్రధాని అన్నారు.

అణుశక్తి రంగంలో శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరచడానికి భారత ప్రభుత్వం తన కృషిని తీవ్రతరం చేయగలదని ఆమె చెప్పారు. అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించడమే ఈ కృషి లక్ష్యమని కూడా ఆమె వివరించారు.

అంతకుముందు ఒక సభ్యుడు తన ప్రసంగంలో ఇలా అన్నారు "అణ్వస్త్రాలను ఉత్పత్తి చేయడాన్ని భారత దేశం సిద్ధాంతరీత్యా వ్యతిరేకిస్తుందని లాల్ బహదూర్ శాస్త్రి ఒకసారి పార్లమెంటులో చెప్పారు. అర్థికంగా కూడా అది లాభదాయకంకాదని ఆయన అన్నారు. అయితే 25 కోట్ల రూపాయల వ్యయంతో భారతదేశం అణ్వస్త్రాలను ఉత్పత్తి చేయవచ్చునని అమెరికా అణుశక్తి సంస్థ అధ్యక్షుడు పేర్కొన్నారు. అందువేత అణుశక్తి సంస్థకు అచ్చితమైన లక్ష్యాలను నిర్దేశించి, పరిపాలనా సంబంధమైన ఆటంకాలవ ఎదుర్కొనడంలో దానికి తోడ్పడాలి."

చైనా విషయంలోనే, అణ్వస్త్రాల విషయం లోను, ప్రభుత్వం నిర్దిష్టమైన ఏ విధానాన్ని అవలంబించాలని మరొక సభ్యుడు కోరారు.

తనకు ముప్పు ఏర్పడినప్పుడు, ప్రతీకార చర్యలను తీసుకొనగలదని భారతదేశం ప్రపంచానికి స్పష్టం చేయాలని ఆయన అన్నారు.

భారతదేశంఅణ్వస్త్రాన్ని ప్రేల్చనవసరంలేదు. అయితే స్వల్ప వ్యవధిలో అణుబాంబును ఉత్పత్తి చేసే స్వామతను కలిగి వుండాలని మరొక సభ్యుడు సూచించారు.

భారత ప్రభుత్వం మొత్తం సమస్యను పరిశీలించాలని, ఇదివరకటి వాగ్దానాలకు కట్టుబడి వుండనవసరంలేదని ఇంకొక సభ్యుడు పేర్కొన్నారు.

అణ్వాయుధ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకొనే కార్యక్రమాన్ని మరింతగా అమలు పరచాలని సభ్యులు కోరారు. అంతకుముందు కార్యవర్గం 1965 అయ్య వ్యయాలను ఆమోదించింది.

తాష్కెంట్‌లో తిరిగి 33 సార్లు భూప్రకంపనం

వేలాది మంది ప్రజల నిరాశ్రయం

మాస్కో, మే 11 :

ఉజ్బెకిస్తాన్ రాజధాని నగరమైన తాష్కెంట్ లో మొన్న పలుసార్లు భూమి కంపించడంతో వేలాదిమంది ప్రజలు నిరాశ్రయులైనారు.

గత రెండు రోజులలోను 33 సార్లు భూమి కంపించింది. తత్ఫలితంగా పెక్కు గృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, విద్యుచ్ఛక్తి స్తంభాలు నేలకూలాయని తెలిసింది. సోమవారంరాత్రి వరుసగా రెండు గంటల సేపు భూమి కంపించింది. తాష్కెంట్ నగరవాసులలో చాలామంది తోటలలోను, ఇండ్ల ఆవరణలలోను జీవిస్తున్నారు.

టాంకులు, బుల్‌డోజర్లు, క్రేనులు, శిథిలాలను తొలగిస్తున్నాయి.

ఏప్రిల్ 26 వ మొదటిసారిగా భూమి కంపించినప్పటినుంచి నిన్నటివరకు జరిగిన భూప్రకంపనాలలో నిల్లరు మరణించారని 150 మంది గాయపడ్డారని అధికారవర్గాల వారు అంటున్నారు. అయితే గాయపడి ఆసుపత్రిలో చేరినవారిలో ముగ్గురు మరణించినట్లు తెలిసింది.

సోవియట్ ఉపప్రధాని శ్రీ ఇగ్నాతి నోవికోవ్ మొన్న తాష్కెంట్‌నగరం వెళ్ళారు.

క్రీడారంగం

ఆసియా ఫుట్ బాల్ పోటీలు

క్వార్టర్ ఫైనల్స్‌లో ఇజ్రాయెల్ జట్టు గెలుపు

మనిలా, మే 12—ఆసియాయువజన ఫుట్‌బాల్ పోటీలలో ఇజ్రాయెల్ జట్టు నిన్న భారత్ జట్టును 4—0 గోలులతో ఓడించి సెమి ఫైనల్స్‌కు చేరుకొన్నది.

ఇజ్రాయెల్ ఆటగాండ్రు ఆట జరిగినంతసేపూ పై చేయిగానే వున్నారు. భారత్ జట్టు వాలా దుర్బలంగా వుంది. ఆట ప్రారంభమైన అయిదు నిముషాలకే ఇజ్రాయెల్ జట్టులోని సెంటర్ ఫార్వర్డ్ ఆటగాడు యుజోకల్ శాసన్ గోలుచేశాడు. మరొక అయిదు నిముషాలతో జియోరాస్పిగల్ అందించిన బంతిని శాసన్ నేర్పుగా గోలులోకి తన్ని రెండవ గోలును సాధించాడు.

ఆట ప్రథమార్థంలో భారతీయ ఆటగాడు మహ్మద్ హమీద్‌కు దెబ్బతగిలింది. ప్రథమార్థం ఇక కొంచి నిముషాలలో ముగుస్తుందనగా ఇజ్రాయెల్ ఆటగాడు మెసా రోసనో తమ జట్టుకు మూడవ గోలును సాధించాడు.

ద్వితీయార్థంలో గోలు చేయడానికి భారతీయ జట్టు తీవ్రంగా ప్రయత్నించింది. కాని ఇజ్రాయెల్ గోల్‌కీపర్ జోసెఫ్ సార్వానోక్ ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. ఆట ప్రారంభమైన 60 వ నిముషంలో రోమనో మరొక గోలు చేశాడు.

ఆట అనంతరం భారతీయ కోచ్ ఎం. వెంటయ్య విలేఖరులతో మాట్లాడుతూ తమ జట్టు తమను మించిన జట్టుతో ఆడినదని, గెలుపును సాధించడానికి తాము శాయశక్తులా ప్రయత్నించామని అయితే అదృష్టం లేకపోయినదని అన్నారు.

గత ఏడాది విజేతలైన ఇజ్రెల్ జట్టుతో తమను పోటీ పెట్టినందుకు పోటీల నిర్వాహకులకు వెంటయ్య నిరసన తెలిపారు.

భారత్—ఇజ్రాయెల్‌ల మధ్య జరిగిన ఆటను నిన్న 20 వేల మంది తిలకించారు.

సెమిఫైనల్స్‌లో ఇజ్రాయెల్ జట్టుకు, కొమింగ్‌టాంగ్ చైనా జట్టుకు పోటీ వుంటుంది.

కేరళ, మే 12 : పులపాల నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీ నేతి వెంకటరమణ అధ్యక్షతన సమావేశమైనది. అల్డర్‌మెన్‌గా మాజీ కౌన్సిలర్లు శ్రీ అడ్డేపల్లి నాగయ్య, శ్రీ కమ్మకుర్తి రామయ్యలు నామినేషన్లు దాఖలు చేశారు. 8—7 వోట్లతో అడ్డేపల్లి నాగయ్య అల్డర్‌మెన్‌గా ఎన్నికయినట్లు ప్రకటించారు.

రాజమండ్రిలో పడగాడ్పులు

రాజమండ్రి, మే 12 : ఈనెల 9, 10 తేదీలలో రాజమండ్రిలో వడగాడ్పు ఉధృతి నడిచాయి. ఉష్ణోగ్రత 9 వ తేదీన 113 డిగ్రీలు, 10 వ తేదీన 114 డిగ్రీలు వున్నది. శనివారంనాటి అగ్నిప్రమాదంవల్ల

[illegible] పూరిపాక తగులబడుటంవల్లా [illegible] సామాగ్రి కరిగి పాడై, [illegible] యల నష్టము సంభవించినట్లు

మే 19 నుండి

నూతన్

అరుణాచలం స్టూడియోస్ వారి

మంగళసూత్రం

నిర్మాత, దర్శకుడు. ఏ.కె. వేలన్



నెగటివ్ రైట్స్: ఈస్ట్ ఇండియా ఫిలింస్ ఎగ్జిబిటర్స్

భారత రామాయణాల్లోని రసవత్తర సన్నివేశాలుగల భక్తిరస చిత్రం!

3 వ వారం

వెయిటింగ్ ఫాంటియన్లు శ్రీదండమూడి... శ్రీ కామినేని భీమాంజనేయులుగా నటించిన చిత్రం!

ఇదివరకు వెండితెరపైరాని మహాత్మ్యాల పురాణగాథ! చూడండి...

శ్రీ హనుమాంజనేయయుద్ధం

చిత్రములలోకెల్ల మేటిచిత్రమని వేనోళ్ల చాటబడుచున్న గొప్పచరిత్రాత్మక చిత్రం..

2 వ వారం



శ్రీ శంభు ఫిలింస్ వారి...

శ్రీ కాకుళ

ఆంధ్రమహావిష్ణు కథ

నిర్మాత: దగ్గుబాటి లక్ష్మీనారాయణ చౌదరి

దర్శకత్వం: ఏ.కె. శేఖర్

ఆంధ్ర, సీడెడ్: విజయ

నైజాం: ఉషా ఫిలింస్

VIJAYA

Printed and [illegible] Rao Estates (Private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor : S. Sambhu Prasad. Phone: Vijayawada 2667 & 660.